# జీవిత సభ్యత్వం

## 2011 ఆగస్టు - సెప్టెంబరులలో పంపిన వారి వివరాలు

| క్ర.సం | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | సెప్టెంబరు' 11 | రాజారాం సింగ్, న్యూ పాల్వంచ | 500.00 |
| 2. | సెప్టెంబరు' 11 | కె.యస్.యస్. పద్మలత, తా.గూడెం | 1000.00 |
| 3. | సెప్టెంబరు' 11 | దొండపాటి. వెంకటేశ్వర్లు, ముటుకూరు గుంటూరు జిల్లా | 500.00 |
| | | మొత్తం | **2000.00** |

# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/- పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది.
6. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్,**

**బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32,**

**జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087**

**ఫోన్: 99595-53218**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2009-2011, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :11 సంచిక: 5 హైదరాబాద్ 2011 సెప్టెంబరు పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-**



## హైదరాబాద్ జూబ్లీ సెంటర్

# వెండి పండుగ వేడుకలు

అవతార్ మెహెర్‌బాబా హైదరాబాద్ జూబ్లీ సెంటర్ రజతోత్సవ వేడుకలు **2011 నవంబరు 13, ఆదివారం ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల దాకా** ఏకబిగిన ప్రత్యేక వినూత్న సహవాస్ కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు కార్యదర్శి శ్రీ రాజేంద్ర మెహెర్ తెలిపారు. బాబా ప్రేమికులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు. ❀

# గృహ ప్రవేశం

ఆదర్శనగర్, హైదరాబాద్‌లో శ్రీమతి వై.సత్యవతి, శ్రీ వెంకయ్య గార్లు తమ ఇంటి నంబరు 5-9-22/20, బిర్లా మందిరం దగ్గర నూతన గృహ ప్రవేశ సందర్భంగా 2011 అక్టోబరు 5, సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు మెహెర్‌బాబా సత్సంగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాబా ప్రేమికులందరూ తప్పక కావాలని ఆమె కోరారు. ❀

# నల్గొండ - మిర్యాలగూడాలలో

నల్గొండ పట్టణంలో స్థానికంగా **రామగిరి సాయి అభినయ్ ఎన్క్లేవ్ అపార్ట్‌మెంటులో** 08.10.2011 సా. 6 నుండి 8 వరకు బాబా సత్సంగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు శ్రీ గోపగాని నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, 09.10.2011 ఆదివారం ఉదయం 9 నుండి 1:30 వరకు **మిర్యాలగూడలోని అవతార్ మెహెర్‌బాబా సెంటర్‌లో సహవాస్** నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

శ్రీ రమణ, హరిబాబుల భజన, బాబా సందేశాలపై శ్రీమతి వేణుకుమారి తదితరుల ప్రసంగం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవలిసిందిగా శ్రీ గోపగాని(9246866768) తెలిపారు.





**బాబా సందేశం**

**భగవత్తత్త్వము అనుభవైక వేద్యమైనది,**
**అది వాదోప వాదాలకతీతమైనది -మెహెర్‌బాబా**

God cannot be explained and discussed.
God can only be lived. - Meher Baba

**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | ఫ్లీడర్ | 6-14 |
| 3. | స్త్రీ మండలి | 15-17 |
| 4 | మా మాటలు | 18-19 |
| 5. | లార్డ్ మెహెర్ | 20-21 |
| 6. | కొత్త జీవితం | 22-29 |
| 7. | ఆదీ జీ | 30-34 |
| 8. | సామలవారి గీతం | 35 |
| 9. | బాటసారులు | 36-37 |
| 10. | ప్రార్థనలు | 38-39 |


**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

<u>మనవి</u>

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

## ఖమ్మం బాబా సెంటర్

# గోల్డెన్ జూబ్లీ

అవతార్ మెహెర్‌బాబా ఖమ్మం సెంటర్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవములు 2012 ఆగస్టు 10, 11, 12 తేదీలలో అంతర్జాతీయ ప్రేమిక సహవాస్‌గా నిర్వహించాలని నిర్ణయించడమైనదని, ఈ సహవాస్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనగోరు ఆసక్తిగల బాబా ప్రేమికులు తమ వివరాలను ఆయా స్థానిక బాబా సెంటర్ అధ్యక్ష, కార్యదర్శి ద్వారా 2011 అక్టోబరు 30 లోగా కార్యనిర్వాహకుని అడ్రస్ -శ్రీ ఆర్. రామచంద్రయ్య, (98486 07718) ఇంటి నంబరు 10-1-17, మామిళ్ళగూడెం, ఖమ్మం-507 001.పంపవలెనని కోరుతున్నారు.

---

**మెహెరాబాద్‌లో భోజన / బస ఏర్పాట్లుకై - 2011 సెప్టెంబరు నుండి**

| | సి/డి హాస్టల్స్ | ఆంధ్ర రెస్ట్ హౌస్ | యం.పి.ఆర్ |
|---|---|---|---|
| వసతి ఒక్కొక్కనికి | 40/- | 30/- | 250/- |
| భోజనం / ఫలహారం / టీ ఒక్కొక్కనికి | 100/- | 75/- | 230/- |

**- సి/డి హాస్టల్స్‌లో ముందుగా రిజర్వేషన్‌లేని ఎడల మొదటిరోజున రూ. 60/- చెల్లించవలెను.**

---

# పత్రిక రాకపోతే..,

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 నెలలో హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. ఐతే మీ అడ్రస్‌కు పోస్టులో పత్రిక 25 వ తేదీ తర్వాత కూడా రాకపోతే ఒకటి రెండు రోజులు వేచి చూసి మరో పత్రిక కాపీ కోసం **శ్రీ యన్. మహేశ్వర్‌రావు 040- 27964050, 9441218841, శ్రీ కె.యస్.ఓంప్రకాశ్- ఫోన్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు. **ప్రతి నెలా 20వ తేదీ కల్లా** www.srimeherbaba.com **సందర్శించగలరు. మీ వార్షిక చందా సక్రమంగా చెల్లించగలరు.**





## సంపాదకీయం

# అక్టోబరులో నవజీవనం

1937 నుండి 1949 మధ్యకాలంలో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి మస్తుల అన్వేషణ కార్యక్రమంలో భాగంగా సుమారు 75 వేల కిలో మీటర్లు ప్రయాణించి 20 వేల మంది భగవదన్వేషకులతో సాంగత్యం పూర్తయ్యాక, మెహెర్‌బాబా నవజీవనం పేరిట మరో కష్టతరమైన క్రొత్త జీవన విధానానికి 1949 అక్టోబరు 16 నుండి శ్రీకారం చుట్టారు. ఇదొక సత్య జీవిత విధానం. ఈ విధానంలో ఇష్టంగా పాల్గొనేందుకు ఆమోదం తెలిపిన కేవలం 20 మందిని మాత్రమే ఎంపిక చేసుకుని బాబా వారితో కఠినాత్మకమైన జీవితాన్ని గడిపారు.

ఈ జీవన విధానంలో ప్రధానంగా ఎటువంటి పరిస్థితుల్లో అబద్ధాలు ఆడరాదన్నారు. కోపం రారాదన్నారు. డబ్బులు ముట్టుకోరాదు. ధనార్జన నిషిద్ధమన్నారు. కడుపు నింపుకోవడానికి భిక్షాటన చేయ్యాలన్నారు. కామం, క్రోధం ఏ మాత్రం దరి చేరనీయకూడదన్నారు. ఎవరికీ హాని తలపెట్టరాదన్నారు. ఇతరుల గురించి చెడుగా, ముఖ్యంగా రాజకీయాలు మాట్లాడరాదన్నారు. గౌరవ సత్కారాలు ఆశించరాదన్నారు. ఎలాంటి కష్టాలు ఎదురొచ్చినా నిజం మాత్రమే పలకాలి. ఎంతటి విపత్కర పరిస్థితులు, కష్టాలు, నష్టాలు, ఎదురైనా చిరునవ్వుతో వుండాలన్నారు. కాలినడకన ప్రయాణం . రేపటి గురించి చింతించకుండా, వర్తమానంలో ఆనందంగా వుండాలన్నారు మెహెర్‌బాబా.

అదే నవజీవన విధానం. ఇదే క్రొత్త జీవిత లక్ష్యం.

ఈ షరతులన్నింటికీ సిద్ధపడినవారితోనే బాబా ఈ సత్యజీవితాన్ని ఆచరించి, ఆచరణలో అసాధ్యం కాదని రుజువు చేసి చూపారు. ఆనాటి రోజల్లో జరిగిన ప్రతి విషయం గ్రంథస్తం చేసి, అనేక పుటలలో నేటికీ ప్రత్యక్ష సాక్షీభూతంగా మనకు లభిస్తున్నాయి. సుమారు అర్ధ శతాబ్దం క్రింద ఎలాంటి సౌకర్యాలు లేని రోజుల్లో అవతారుడు సమస్త మానవాళి కోసం నవజీవన విధానాన్ని పాటించారు. నవజీవనం నిరంతరం నిర్విరామంగా, తాను భౌతికంగా లేకున్నా ఈ క్రొత్త జీవనం కొనసాగుతుందని బాబా భరోసా ఇచ్చారు.

బాబావారు నవజీవనం 1949 అక్టోబరు 16 ప్రారంభించారు.

మరి కొద్ది రోజులలో అక్టోబరు మాసంలో అడుగిడబోతున్నాం.

ఆనాడు అవతారుడు గడిపిన ఆ మధుర క్షణాలు బాబా ప్రేమికులందరూ కొన్ని క్షణాలు స్మరించుకోవాలనుకోవడం ముదావహం. ❀

భగవదన్వేషకుని యదార్థ జీవితగాథ

# ప్లీడర్

**ఆంగ్ల సంకలనం: అన్నా ఖండాలే, మెహెరాబాద్**
**తెలుగు సేత: జి. మోహన్‌రావు, విశాఖపట్నం**



## ప్లీడర్ -

ప్లీడర్ బాబా ఆజ్ఞ ప్రకారం పలు ప్రదేశాలలో పర్యటిస్తున్నాడు. బాగా నీరసించి పోయాడు. ఇదిలావుండగా ఓ రోజున నీరసంతో కళ్ళు తిరిగి క్రింద పడిపోవడంతో ఆయన్ని బొంబాయిలోని ఆసుపత్రిలో చేర్పించారు. బాబా మండలి సభ్యులు కాకాబారియా ఆసుపత్రిలో ఆ స్థితిలో ప్లీడర్‌ను చూసి కళ్ళ నీళ్ళ పర్యంతమయ్యాడు. కాకాబారియా ఆ విషయాలన్నీ మెహెర్‌బాబాకు తెలియచేశాడు. ఏమైనప్పటికీ బాబా ప్లీడర్‌ను బొంబాయి నుండి కాశీ వెళ్ళమని అక్కడ ఎప్పటిలా భిక్ష ఎత్తుకుని బ్రతకాలని ఆదేశిస్తూ ఓ తంతి పంపారు. ఈ దఫా కాశీలో తన తిండికోసం రోజుకు రెండు అణాలు ఖర్చు పెట్టొచ్చని పేర్కొన్నారు. అలా బొంబాయి నుండి కాశీకి వెళ్ళేముందరే ప్లీడర్ తల్లి మరణించింది. ఆమె అంత్యక్రియలకు హాజరయి, ఆ పిదప బాబా ఆజ్ఞ ప్రకారం కాశీకి వెళ్ళాడు.

అ దరిమిలా బాబా ఆజ్ఞ ప్రకారం పంచాగ్ని, మౌంట్ అబూ చెంతలోని గుహలలో కొంతకాలం ఏకాంతవాసం వున్నాడు. ఆ తర్వాత కాశీ, రుషీకేష్‌లలో పర్యటనకై వెళ్ళాడు. అలా చాలాకాలం పర్యటించి ప్రయాణాలు చేసిన పిదప బొంబాయికి చేరి బాబాను దర్శించుకుని మస్తు ఆశ్రమంలో గడిపాడు. మండలి సభ్యుడు సేవక్ కొత్వాల్‌తో కల్సి, మస్తుల అన్వేషణలో, అహ్మద్‌నగర్‌కు సమీపంలోని రాహూరీ గ్రామంలో మస్తు ఆశ్రమం నెలకొల్పడంలో ప్లీడర్ కృషిచేశాడు.

1936 ఆగష్టులో బాబా రాహూరీ మస్తుల ఆశ్రమాన్ని నెలకొల్పారు. ఈ ఆశ్రమంలో ప్లీడర్, రావ్ సాహెబ్ అనే మరో బాబా ప్రేమికుడిని సూపర్‌వైజర్‌లుగా నియమించారు.





మస్తుల అన్వేషణలో వీరిది ప్రధాన పాత్ర. 1936 అక్టోబర్ 4న తొలిసారిగా రాహూరీ ఆశ్రమానికి మహ్మద్ మస్తును ఎంపికచేసి తీసుకువచ్చింది ప్లీడర్ మహాశయుడే. ఆ దరిమిలా 1937 మే లో ఈ ఆశ్రమాన్ని బాబా మూయించి వేసి, మెహెరాబాద్‌కు బదిలీ చేశారు. తిరిగి అక్కడ కూడా ప్లీడర్, బైదుల్ మస్తుల ఆశ్రమాన్ని పర్యవేక్షించారు.

1938లో బాబా పంచాగ్నిలో వున్నారు. ఆ సమయంలో తిరిగి ప్లీడర్‌ను కాశీ వెళ్ళి ఎనిమిది నెలలు వుండమన్నారు. మాధవకోళం ఎత్తుకుని కొన్నాళ్ళు, మరి కొంతకాలం కఠిన ఉపవాసం వుండమని ఆదేశించారు. ప్లీడర్‌తో పాటు కొంతకాలం వుండేలా కాకా బారియాను కూడా బాబా కాశీకి పంపారు. ఆ తర్వాత కాకాబారియా పంచాగ్ని లో వుంటున్న బాబా దగ్గరకి వచ్చాడు. ఆ తర్వాత కొంతకాలానికి ప్లీడర్ మెహెరాబాద్‌కు వచ్చి మస్తు ఆశ్రమం పనులు చూసుకున్నాడు.

ఆనాడు ప్లీడర్ సమక్షంలో మస్తు ఆశ్రమంలో జరిగిన కొన్ని ప్రత్యేక సంఘటనలు తప్పక తెలుసుకోవాలి.

బాబా వారి ఆజ్ఞ ప్రకారం మస్తు ఆశ్రమంలో ఎవ్వరూ కూడా ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయరాదు. ఐతే, లాల్ సాహెబ్ అనే మస్తుకు ఈ దురలవాటు అధికంగా వుండేది. అతను తరచు ఉమ్మి వేస్తుండేవాడు. ఇది గమనించిన ప్లీడర్ ఆ మస్తును – నీకు ఒక్కసారి కాదు, సుమారు 10 సార్లు పైగా బాబావారి ఆజ్ఞను ధిక్కరించేలా ఉమ్మి వేస్తున్నావని హెచ్చరించాడు. దీన్ని చూస్తూ ఎలా ఊరుకోవాలి అని ప్లీడర్ ఆ మస్తుని ప్రశ్నించాడు.

పార్శీ దాదా – దయచేసి నన్ను క్షమించవయ్యా అని వేడుకున్నాడు లాల్ సాహెబ్ మస్తు.

బాబా మహ్మద్ మస్తుని అమితంగా ప్రేమిస్తారు. ఒకసారి మహ్మద్ మస్తు బాబా సమక్షంలోనే ప్లీడర్‌పై కోసంతో ఊగి పోయాడు. మహ్మద్ మస్తుని ప్లీడర్‌పై కోప్పడొద్దని బాబా సర్ది చెప్పారు.

ఇదయిపోయిన కొన్నాళ్ళకు మరో సందర్భంలో మహ్మద్ మస్తు ప్లీడర్‌పై వీరంగం చేసి, బాబాని దుర్భాషలాడాడు.

ఆ సమయంలో బాబా అక్కడ లేరు.

మెహెర్‌బాబాను ఉద్దేశించి చెడ్డగా మాట్లాడే సాహసం చేస్తావా అని, ప్లీడర్ మహ్మద్ మస్తుపై కన్నెర్ర చేశాడు.

ఐతే మహ్మద్ మస్తుకి ప్లీడర్‌కున్న ఆధ్యాత్మిక శక్తి గురించి బాగా తెలుసు కాబట్టి, వెంటనే మెత్తబడిపోయి, పార్శీ దాదా, ... క్షమించవయ్యా అంటూ కాళ్ళ బేరానికి వచ్చాడు.

మస్తు ఆశ్రమంలో ఒక మస్తు, బాబా ఎప్పుడైనా ఆశ్రమానికి వస్తే, ఆయన్ని చూడగానే సంతోషంతో పాడుతూ, కేరింతలతో నృత్యం చేసేవాడు.

అలాంటిది అతను ఒకరోజున ఏం చేసాడంటే ఆశ్రమంలోని మరో మస్తుని తన కాలితో ఒక తన్ను తన్నాడు.

ఇది చూసి ప్లీడర్ విసుగుతో ఆ మస్తు చేతిని మెలిపెట్టి, జాగ్రత్త! అని హెచ్చరించాడు.

ఆ మర్నాడు ఎప్పటిలా బాబా మస్తు ఆశ్రమానికి రాగానే, ఎప్పుడూ ఆనందంతో గెంతుతూ, పాటలు పాడుకుంటూ ఎదురొచ్చే ఆ మస్తు కాస్తా గమ్మునున్నాడు. విచార వదనంతో, మౌనంగా, ఏమీ ఎరగనట్లు బాబా ఆశ్రమానికి వచ్చినా అంటీ అంటనట్లున్నాడు. బాబా వెంటనే ఏమయిందన్నట్లు ప్లీడర్‌కేసి చూసారు.

ముందురోజు జరిగిన సంగతి బాబాతో చెప్పగానే, ప్లీడర్‌ను బాబా చివాట్లుపెట్టారు.

You are a butcher అని కోప్పడ్డారు.

ఇది భరించలేని ప్లీడర్, ఇకపై తనను ఈ మస్తుల విధుల నుంచి తప్పించమని రెండు చేతులూ జోడించి ప్రాధేయపడ్డాడు.

ఒక యజమాని దగ్గర కొన్ని సంవత్సరాలపాటు పనిచేసిన ఒక సేవకుని మాదిరి, నన్ను ఇక్కడ్నుంచి వెళ్ళిపోయేందుకు అనుమతించమని ప్లీడర్ బాబాని కోరాడు.

బాబా ఆశ్చర్యంతో ఏం అడుగుతున్నావో తెలుసా? అని ప్లీడర్‌ని ప్రశ్నించారు.

సరే – నా కోసం ఆఖరిగా ఈ పని చేసిపెట్టు అన్నారు. ఆశ్రమంలో వున్న మస్తులు, పిచ్చి వారందరితో కలిసి, **'రాజా గోపీచంద్'** నాటిక ప్రదర్శన ఏర్పాటు చేయమని బాబా ప్లీడర్‌ను కోరారు.

మస్తులు, పిచ్చి వారితో నాటకం ఆడించమంటే సాధ్యమేనా?

మస్తులు – వారు భగవదోన్మత్తులు.

వారిచేత ప్రేక్షకుల ఎదుట నాటక ప్రదర్శన ఇప్పించడ మంటే సాధ్యమా?

ఆ పిచ్చివాళ్ళని స్టేజిపై కంట్రోలు చేయగలమా?

ఇదంతా అసాధ్యమే!

ఐనప్పటికీ, బాబా ఇచ్చ ప్రకారం, తన శాయశక్తులా కృషి చేసి, ఈ అసాధ్యపు కార్యాన్ని, సుసాధ్యం చేయాలని ప్లీడర్ నడుం బిగించాడు.

ప్లీడర్‌కు సహాయంగా మండలి సభ్యులు –ఏరుచ్, హోమీలను నియమించారు. అలాగే ప్రతిరోజూ మస్తులు – పిచ్చివారితో ప్లీడర్ ఆ నాటకం ప్రాక్టీసు చేయించడం మొదలెట్టాడు. తెల్లవారుఝామున ఐదు గంటలకు రిహార్సులు ప్రాక్టీసు చూడ్డానికై బాబా వచ్చేవారు. మెహెరాబాద్‌లో నాటకానికై తగిన ఏర్పాట్లు చేశారు.

1938 సెప్టెంబరు, 25, ఆదివారంనాడు God - Mad Ashram ప్రత్యేక నాటిక కార్యక్రమం ఏర్పాటు జరిగింది.





పెద్ద స్టేజి ఏర్పాటు చేశారు.

కాంతివంతమైన పవర్ ఫుల్ Flood lights ఏర్పాటుచేశారు.

పూనే నుండి నాటకంలోని పాత్రధారులకు అవసరమైన దుస్తులు తెప్పించారు.

బాబా ప్రేమికులు పూనే, ముంబాయి, నాసిక్, అహ్మద్‌నగర్‌ల నుండి ఈ ప్రత్యేక నాటిక కార్యక్రమం చూడ్డానికై బాబా తన ప్రేమికులనందరినీ పిలిపించారు.

ఎగువ మెహెరాబాద్ నుండి స్త్రీ మండలిని ఆహ్వానించారు.

నాటకం గొప్పగా రక్తి కట్టింది. నటులందరూ చక్కగా నటించారు. ప్రముఖ నటుల మాదిరిగా మస్తులు సహజసిద్ధంగా తమ తమ పాత్రలు పోషించారు.

కొంతమంది ప్రేక్షకులయితే, ఈ నటించిన పాత్రధారులందరూ గొప్ప నటులుగా భావించారు. నాటకం పూర్తయ్యాక బాబా ఆనందంతో ప్లీడర్‌ను వేదికపైకి ఆహ్వానించి, అందరి సమక్షంలో గట్టిగా ఆలింగనం ఇచ్చారు.

"Today my work is done, and on this stage of the universe I give you my embrace" అని బాబా ప్రకటించారు.

రెండ్రోజులు తర్వాత ఆశ్రమంలోని మొత్తం 36 మందిలో 18 మందిని వారి వారి స్వస్థలాలకు పంపి వేశారు. ఆశ్రమం నుండి వారి నిష్క్రమణకు, నాటక ప్రదర్శనకు తగిన ప్రాపంచిక సంబంధం వుందని బాబా ప్రకటించారు.

యూరోప్ అంతా యుద్ధానికి సిద్ధమౌతోంది. రష్యా, ఫ్రాన్స్, ఇంగ్లాండు దేశాలు, జర్మనీ, ఇటలీ, ఇతరులకు వ్యతిరేకంగా పోరాడనున్నాయని బాబా ప్రకటించారు.

ఒక సందర్భంలో బాబా ప్లీడర్‌తో మాట్లాడుతూ తన మండలికి సంబంధించి 1938 అక్టోబరు, 8వ తేదీన ఒక ప్రత్యేకత వుందన్నారు. ఆ రోజున వారందరి సంస్కారాలు తుడిచిపెట్టుక పోతాయని బాబా ప్రకటించారు. వారందరూ సంస్కారాల బంధనం నుండి విముక్తులవుతారని బాబా అన్నారు.

బాబావారి సందేశంలోని భావార్ధం వారికే తెలుసు. మండలి సభ్యులు ఇవేవీ పట్టించుకోకుండా తమ మానాన వారికి అప్పజెప్పిన పనులు చేసుకుంటున్నారు.

ఆ తర్వాత మండలి వారికి సంబంధించి మరో విశేషం జరిగింది.

ఓ రోజున బాబా ఏం చేశారంటే, తన మండలి సభ్యుల జాబితా రాసి, బాబా స్వయంగా చేవ్రాలు చేసి, ప్లీడర్ చేతి కిచ్చారు.

గమ్మత్తు ఏమంటే ఆ జాబితాలో ప్లీడర్ పేరు లేదు.

ఈ విషయాన్నే ప్లీడర్ నేరుగా బాబాను అడిగాడు.

అందుకు బాబా ఏమన్నారో తెలుసాండి!!

"You are not in my circle. You are under my will." అని అన్నారు.

బాబా మండలి సభ్యుల జాబితా తీసుకుని బాబావారి గది నుండి బయటకు వస్తుంటేనే

పలువురు మస్తులు ఫ్లీడర్‌ను చుట్టిముట్టారు.

ఎలాగో ఆ జాబితా గల కాగితాలు చేజారిపోయి, మస్తుల చేతుల్లోకి పోకుండా ఫ్లీడర్ జాగ్రత్తపడ్డాడు.

ఈ మండలి సభ్యుల జాబితా నుద్దేశించి – బాబా ప్రేమికుడు డా॥ ఘనీ “ The cat is out of bag” అని వాఖ్యానించాడు.

బాబా వారిచ్చిన మండలి సభ్యుల జాబితా ఫ్లీడర్ దగ్గరనే ఆయన చనిపోయే దాకా చాలా భద్రంగా వుంది.

ఆయన చనిపోయాక బాబా తన సోదరి మణిజా. యస్. ఇరానీని ఖుర్దేద్ ఇరానీకి ఒక లేఖ రాయమని చెప్పారు.

ఖుర్దేద్ ఇరానీతో కల్సి ఫ్లీడర్ వుండేవాడు.

ఆ మేరకు, మండలి సభ్యుల జాబితాను వాపసు పంపమని కోరుతూ ఖుర్దేద్‌కు మణీజా లేఖ రాసింది.

ఖుర్దేద్ కూడా ఆ మండలి సభ్యుల జాబితానంతటినీ ఒక ప్రత్యేక గుడ్డ సంచిలో భద్రంగా వుంచి, 1960 ఆగష్టు, 30న బాబా పేరున పోస్టులో పంపాడు.

ఇందుకోసం, ఖుర్దేద్ ఒక ప్రత్యేక క్లాత్ సంచీని తయారు చేసి దానిపై బాబా పేరు రాసి, దానిపై మరో ప్రత్యేక కవరులో ఏరుచ్ పేరు, దానిపైన మరో కవరుపెట్టి దానిపైన ఆదీకె ఇరానీ పేరు రాసి భద్రంగా బాబాకు అప్పజెప్పారు.

బాబా స్వయంగా ఆ గుడ్డ సంచిని విప్పి, అందులోని కాగితాలు తీసుకుని, ఖుర్దేద్‌కు కాగితాలు ముట్టినట్లుగా జాబు రాయమని ఏరుచ్‌ని బాబా ఆదేశించారు.

ఇదంతా 1960 సెప్టెంబరు 2న జరిగింది.

1938 అక్టోబరు, నవంబరు నెలలో ఫ్లీడర్‌ని తిరిగి పంచగనిలో ఏకాంతవాసం వుండమని బాబా ఆదేశించారు.

ఆనాడు బాబా ముంబాయిలో వున్నారు.

ఏకాంతవాసంలో వుండగా, ఫ్లీడర్‌ను ఒక పవిత్ర శ్లోకం ఇచ్చి దాన్ని పంచగని గుహలో వుంటూ నిరంతరం పఠించమన్నారు.

బాబా ఫ్లీడర్‌కు ఆ శ్లోకం చెప్పేముందు ఆ గదిలో వున్న ఏరుచ్‌ను కూడా బయటకు వెళ్ళమన్నారు. ఫ్లీడర్ పంచగనిలోని గుహలో ఏకాంతవాసం ప్రారంభించడానికి ముందు, బాబానే స్వయంగా ముందర రోజు రాత్రి ఆ గుహలో ఏకాంతవాసం వున్నారు.

ఫ్లీడర్ ఆ గుహలో వుంటున్న రోజుల్లో రాత్రిళ్ళు తరచు పాములు వస్తుండేవి.

సుమారు ఓ నలభై దఫాలు పాములు ఫ్లీడర్ కంటబడ్డాయి.

ఆ పాములు ఫ్లీడర్ ఛాతీపై, పొట్టపై నిద్రపోయి, అటు ఇటు తిరగబోతే, వాటి స్పర్శతో మెళుకువ వచ్చి చంపబోతే, అదృశ్యమయ్యేవని, ఎటో ప్రాక్కుంటూ పోయేవని





ఫ్లీడర్ పేర్కొన్నాడు.

1938 నవంబరు, 26న పాశ్చాత్య బాబా ప్రేమికుడు వాల్టర్ మెర్టెన్స్ మెహెరాబాద్‌కు వచ్చాడు. చాలా నెలలుగా అతని భార్య ‘హేడీ’ మెహెరాబాద్‌లోనే వుంటోంది.

బాబా ఆజ్ఞ ప్రకారం, వాల్టర్, హేడీలను, ఫ్లీడర్ పంచగని గుహను చూపించడానికి తీసుకెళతాడు. వారు అక్కడ ఐదు రోజులున్నారు. వారు ఓ రోజు రాత్రి పంచగని గుహలోనే గడుపుతారు.

1938 డిసెంబరు, 8న బాబావారి బ్లూ బస్సు యాత్ర మొదలవుతుంది. ఫ్లీడర్‌ను మెహెరాబాద్ నుంచి మహ్మద్ మస్తును, వాల్టర్, కేటీ ఇరానీ, ఇద్దరు అటెండర్లు – లక్ష్మి, భామిలను తనతో హైదరాబాద్‌కు తీసుకురమ్మనమని బాబా ఆదేశించారు.

ఫ్లీడర్ హైదరాబాద్‌కు చేరాక, నగరంలో వున్న మస్తానీ మాయి మస్తును కలవమన్నారు. హైదరాబాద్ నగరానికి సంబంధించిన తాళం చెవి ఆమె చేతిలో వుందని బాబా ప్రకటించారు.

బాబా ఆమెను స్వయంగా కలవలేదు. తాను ఆమె నగరంలో వున్నానని ఆమెతో చెప్పమన్నారు. ఆ తర్వాత ఆమె వున్న చోటకు వాల్టర్, హేడీలను వెళ్ళమన్నారు. ఆమెతో కలిసి ఫోటో తీసుకోమని చెప్పి, వారి వెంట ఫ్లీడర్‌ను వెళ్ళమన్నారు.

తిరిగి హైదరాబాద్ నుండి ఫ్లీడర్‌ని ముంబాయికి వెళ్ళమని, బాబా తన బృందం సభ్యులతో జబల్‌పూర్ వెళ్ళారు.

**అంకాయ్ గుహలు:–**

మన్మాడ్‌కు సమీపంలో వున్న అంకాయ్ గుహలు ఆధ్యాత్మికంగా అత్యంత అనువైన ప్రదేశమని బాబా అన్నారు.

అంతక్రితం పాపా జస్సావాలా, కాకా బారియాలను పర్వత శ్రేణుల్లో వున్న కొన్ని గుహలను పరిశీలించి రమ్మనమని పంపారు.

వారు తిరిగి వచ్చాక పాపాజస్సావాలా నేతృత్వంలో గుస్తాద్‌జీ, ఫ్లీడర్, భాభానంద్, సేవక్‌లను 1940 జూలై, 30 నుండి, ఒక ఏడాదిపాటు అంకాయ్ గుహలలో ఏకాంతవాసం గడపమని బాబా ఆదేశించారు. ఈ సమయంలో ఫ్లీడర్, భాభానంద్, సేవక్‌లను మౌనం పాటించమన్నారు. గుస్తాద్‌జీ అప్పటికే బాబా ఆదేశాల మేరకు మౌనంలో వున్నాడు. పాపా జస్సావాలా వీరందరి పక్షాన అవసరమైతే మాట్లాడేందుకు, అలాగే వీరందరికీ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఈ చిన్ని బృంద నాయకునిగా బాబా నియమించారు.

ఈ నలుగురు బృంద సభ్యులు పాపా జస్సావాలా మాటలు విధేయతతో పాటించాలని కోరారు.

**పాపా జస్సావాలాను (పిస్తల్)** అని పిలిచేవారు.

ఎందుకంటే పిస్తోలు మాదిరిగా ఆయన వ్యవహరించేవాడని, చమత్కారంగా పాపా జస్సావాలాను పిస్తోలు అని బాబా పిలిచేవారు.

ఇంతకీ ఈ పిస్తోలు మరెవరో కాదు, బాబా మండలి సభ్యుడు ఏరుచ్ యొక్క తండ్రియే.

కాగా వీరందరూ అంకాయ్ గుహలో ఏకాంతవాసం చేపట్టడానికి బయల్దేరే ముందర బాబా పాపా జస్సావాలాను దగ్గరగా పిలిచి, వీరిని జాగ్రత్తగా చూసుకో.

నీ ఆధ్యాత్మిక ఉన్నతి, నీ నడవడికను అనుసరించే ఉంటుందని హెచ్చరించారు.

ఆంకాయ్ గుహలలో బాబా పంపిన నలుగురు సభ్యులు ఎన్నో అనుకోని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది.

బాబా తన స్త్రీ మండలి సభ్యులతో అంకాయ్ గుహలలో వీరు చేస్తున్న ఏకాంతవాసంపై ఇలా అన్నారు.

వీరు మౌనంతో చేస్తున్న ఏకాంతవాసం అత్యంత కఠినమైనది.

వీరికి దగ్గర్లో త్రాగటానికి మంచినీటి బావులు లేవు.

సరైన నీడ లేదు.

తిండి పదార్థాలు కావాలంటే కనీసం 10 మైళ్ళు నడిచి వెళితే కానీ మన్మాడ్ గ్రామం రాదు.

వీరిలో నలుగురు మౌనం పాటిస్తున్నారు.

మాట్లాడేందుకు అనుమతి 'పిస్తల్' నొక్కనికే వుంది.

పిస్తల్ ధాటికి వారు తట్టుకోలేరు.

ఇటీవల వారు పంపే ఒక లేఖలో ఏమని రాశారంటే, అంటూ బాబా ఇలా అన్నారు.

'బాబా మేం మౌనంగా ఈ జీవిత కాలమంతా వుంటాం.

బ్రతికినంతకాలం తిండి గట్రా లేకుండా వుంటాం.

ఐతే ఇవన్నీ మేం 'పిస్తల్' మాకు దగ్గరగా లేనప్పుడే చేయగల్గుతాం, అని వారు లేఖ రాశారని బాబా అన్నారు.

ఒక రకంగా – పిస్తల్ చేసేది కరెక్టు.

ఆ రకంగా క్రమశిక్షణ అలవడుతుంది.

పిస్తల్ ఆ మాదిరిగానే అలవరచుకున్నాడు.

ఆయన ఎక్కడికైనా వెళ్ళాలనుకుంటే ఒక ఏడు రోజులు ముందరగానే తన సామాన్లు అన్నీ భద్రంగా ప్యాక్ చేసేసుకుని ప్రయాణానికై సిద్దంగా వుంటాడు.

పిస్తల్ క్రమశిక్షణ అలాంటిది, అని బాబా వ్యాఖ్యానించారు.

ఆగష్టు 26న పాశ్చాత్య బాబా ప్రేమికుడు విలియం డాంకిన్‌ను పిలిచి, అంకాయ్ గుహలలో తనవారు చేపట్టిన ఏకాంతవాసం ఎలా సాగుతోందో చూసి రమ్మని బాబా పంపారు.





వారు అంకాయ్‌లో మౌనం కొనసాగించగలరో లేదా మెహెరాబాద్‌కు తిరిగి వచ్చేయాలనుకుంటున్నారో వాకబు చేయమని బాబా డాంకిన్‌తో చెప్పారు.

అతను తిరిగి వచ్చి పాపా జస్సావాలా వారందరూ సంతోషంగా వున్నారని ఎలాంటి ఇబ్బందులూ లేవని చెప్పినట్లు బాబాకు వివరించాడు.

బాబా ఆదేశిస్తే తప్పించి, వారు అక్కడ నుంచి తిరిగి రావాలని భావిస్తున్నట్లు పాపా జస్సావాలా చెప్పినట్లు డాంకిన్ తెలియజేశాడు.

ఐతే, మిగిలిన నల్గురూ మాత్రం మౌనంలో వున్నారు కాబట్టి, తనతో ఏమీ ప్రత్యేకంగా చెప్పలేదని డాంకిన్ బాబాకు తగిన సమాచారం అందించాడు.

ఇదిలావుంటే ఓ రోజున ఆ నల్గురిలో ఒకడైన సేవక్‌తో గుస్తాద్‌జీ ఒక లేఖ రాయించాడు.

ఆ లేఖ సారాంశం ఏమంటే

డియర్ బాబా,

నేను సాయిబాబా దగ్గర వున్నాను. నేను ఉపాసనీ మహారాజ్ దగ్గర, ఆ తర్వాత కొంతకాలం సద్గుర్వుణి బాబాజాన్ దగ్గర, నేడు నీ దగ్గర – మెహెర్‌బాబా దగ్గర, మీ ఆదేశానుసారం నడుచుకుంటున్నాను.

కానీ, పాపా జస్సావాలా వంటి వాడు మాత్రం నాకెప్పుడూ తారస పడలేదు. నేడు ఇక్కడ పరిస్థితులు ఏ స్థాయికి చేరాయంటే, ఇక్కడ్నుంచి అతడినైనా పంపించి వేయండి. లేదంటే నేనైనా వెళ్ళిపోతాను.

మమ్ముల్ని రక్షించాలని నీవేమైనా భావిస్తే, మమ్ముల్ని పిస్తల్ బారి నుండి తప్పించడమే మాకు శరణ్యం. అన్యథా మరో మార్గమంటూ లేదు.

అదే సరైన పని అని బాబాకు గుస్తాద్‌జీ లేఖ రాశాడు.

బాబా ఈ ఉత్తరాన్ని చదివి నవ్వుకుని, వెంటనే మండలి సభ్యుడైన విష్ణు మాస్టర్‌ని అంకాయ్ వెళ్ళి వారందర్నీ మెహెర్‌బాద్‌కు పిలుచుకు రమ్మనమని పంపారు.

సెప్టెంబరు 10 నాటికి వారు మెహెరాబాద్‌కు తిరిగి వచ్చారు.

వారందరికీ మెహెరాబాద్‌లో ఖాళీగా వున్న క్వార్టరు ఒకదాన్ని వారి బసకై కేటాయించారు.

ఆ క్వార్టర్స్‌లో వుంటూ వారి మౌనం, ఏకాంతవాసాన్ని కొనసాగించమని బాబా పేర్కొన్నారు.

అలాగే పాపా జస్సావాలాను కూడా మౌనం పాటించమని, ఇకపై ఆ నలుగురు సభ్యులపై ఎలాంటి పర్యవేక్షణ అవసరం లేదని బాబా అన్నారు.

ఈ ఏర్పాటుతో వారందరూ ఎంతో సంతోషించారు.

1940 నవంబరు, 1న, మెహెర్‌బాబా రైల్లో బెంగుళూరు వెళ్ళారు.

ప్లీడర్‌ను మెహెరాబాద్ క్వార్టర్సులోనే ఏకాంతవాసం, మౌనం కొనసాగించమని ఆదేశించారు.

1941 డిసెంబరు, 12న సాయంత్రం 6.45 ప్రాంతంలో మెహెరాబాద్‌లో దిగువన ధుని వెలిగించే చోట నిల్చుని, మెహెర్‌బాబా, ప్లీడర్‌ను ఉద్దేశించి నీకు భగవంతుని దర్శనం తప్పక లభిస్తుంది.

"You will see God" అని ఆశీర్వదించారు.

1941 డిసెంబరు, 29న అలహాబాద్‌లో జరుగుతున్న కుంభమేళాకు బాబా హాజరయ్యారు.

అంతక్రితమే, ఓ 10 రోజుల ముందుగా అక్కడ తగిన ఏర్పాట్లు చేసేందుకు ప్లీడర్‌ను బాబా అక్కడకు పంపారు.

ఆ దరిమిలా వరుసగా ఓ 12 సంవత్సరాల పాటు ప్లీడర్‌కు బాబా దర్శనం లభించలేదు.

1952 నవంబరు, 1న ప్లీడర్‌ను, మరో 50 మంది బాబా ప్రేమికులను ఓ 15 రోజులు వుండేలా మెహెరాబాద్‌కు రమ్మనమని బాబా కబురు పంపారు.

ఆ సమయంలో రాబోయే Fiery free life గురించి బాబా ప్లీడర్, తదితరులకు వివరించారు.

అలా వచ్చినవారితో ఈ రెండు వారాల తర్వాత నా Fiery free life మొదలౌతుందని బాబా ప్రకటించారు.

ఇది చాలా ప్రాముఖ్యత గల సమయం.

ఈ సమయంలో నాతోపాటు ఉండేందుకు, నా Fiery free life కార్యక్రమాలలో తగిన ఏర్పాట్లలో పాల్గొనేలా నేను కొంతమందిని ఎంపిక చేసిన వారిని ఇక్కడకు పిలుస్తానని అన్నారు.

'ప్లీడర్ గత 12 సంవత్సరాలుగా నన్ను చూడలేదు.

నాతో గల సన్నిహిత సంబంధం వల్ల ఇప్పుడు నేను అతడిని ఇక్కడికి పిలిచాను.

ఈ మహత్తర కార్యంలో అతను తప్పక పాల్గొనే అవకాశం లభిస్తుందని బాబా ఆ సమయంలో ప్రకటించారు.

ఆ మర్నాడు నవంబరు 2న ఆదివారం బాబా మెహెరాజాద్ నుండి మెహెరాబాద్‌కు వచ్చారు. అందరూ మెహెరాబాద్‌లోని మండలి హాలులో ఆసీనులయ్యారు.

బాబా ఈ సమయంలో తిరిగి ప్లీడరును ఉద్దేశించి నవంబరు 2,3,4 తేదీలలో ప్రతి రోజూ ఉదయం 9 నుండి 11 గంటల వరకూ, అలాగే సాయంత్రం 3 నుండి 5 గంటల వరకూ భగవన్నామం జపించమని ఆదేశించారు.





# స్త్రీ - మండలి అవసరమా?

మెహెరాజాద్‌లో మెహెరా, మణి, డా॥ గోహెర్- ఇలా పలువురు స్త్రీ మండలి మెహెర్‌బాబాతో వుండే వారు కదా?

బాబా దగ్గర స్త్రీ మండలి ఎందుకు?

వారేం చేస్తారు??

1920వ దశకంలోనైతే స్త్రీ మండలి ఎగువ మెహెరాబాద్‌లో ఉండేది కదా!!

వారు నివసించే భవనాలకు ఎత్తైన ప్రహరీ గోడ ఉండేది.

అక్కడ ఉండే స్త్రీ మండలి సభ్యులు ఎవరూ పురుషుల్ని చూసి వుండరు.

కనీసం మగవారి పేరు సయితం విని వుండరు.

పురుషనామం నిషిద్ధం!!

మెహెరాబాద్ స్త్రీ మండలి సభ్యుల తీరు ముస్లింలలో సహజంగా కనిపించే 'పరదా' ఆచారానికి అనుగుణంగా ఉందనిపిస్తుంది. ఇదుగో ...ఇలాంటి ఆలోచనలు 1970 ప్రాంతంలో నాకు అనేకమార్లు వచ్చాయని వాషింగ్‌టన్ బాబా సెంటర్ నిర్వాహకులలో ఒకరైన **జెఫ్ వొల్వెర్‌టన్** తాను రాసిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు.

ఆయన ఈ విషయమై ఇంకా ఇలా అన్నారు.

"ఇవే ప్రశ్నలు నన్నెవరైనా అడిగితే కూడా సరైన సమాధానం నా దగ్గర ఉండేది కాదు. కొంత ఇబ్బంది పడేవాడిని.

ఐతే, ఇదంతా- బాబా ఇచ్ఛ.

ఆయన నియమ నిబంధనల మేరకు, ఆయన ఆదేశాల్ని, విధేయత, వినమ్రతలతో అమలు చేయాలి తప్పించి, ఎదురు మాట్లాడరాదని ఎవరైనా క్రొత్తవాళ్ళు నన్నడిగితే సమాధానం ఇచ్చేవాడని.

ఐతే, నా ఈ సమాధానం కప్పదాటు విధానమని నాకు తెలుసు.

సరైన జవాబు కాదనీ నాకు తెలుసు.

సంవత్సరాలు గడిచిపోతున్నాయి. ఒకసారి నేను సెలవుల్లో మెహెరాబాద్‌కు వచ్చినప్పుడు - బాబా సూచనల మేరకు కొంతమందితో కల్సి నేను షిరిడీకి దగ్గర్లోవున్న సాకోరీ- ఉపాసనీ మహారాజ్ ఆశ్రమానికి వెళ్ళాను.

సాకోరీలో ఉపాసనీ మహారాజ్ ఆశ్రమంలో మేం మెహెరాబాద్ నుంచి వచ్చామని తెలిసి, వారు మమ్ముల్నెంతో సాదరంగా ఆహ్వానించారు.

గోదావరిమాయి- ఇతర ఆశ్రమ కన్యలు మాకు భోజనం వడ్డించారు.

ఉపాసనీ ఆశ్రమంలో "ఉపసనీ మహారాజ్ ప్రవచనములు" 'UPASINI'S DISCOURSES' పుస్తకానొకదాన్ని అక్కడున్న పుస్తకాల షాపులో కొనుకున్నాను.

ఈ పుస్తకం చదువుతుంటే పైన పేర్కొన్న నా ప్రశ్నలన్నింటికీ జవాబు దొరికిందని 'జెఫ్' ఇలా అన్నారు.

ఉపాసనీ ప్రవచనాలలో హిందూ ధర్మశాస్త్ర ప్రకారం, హిందూ వివాహ వ్యవస్థలో భార్యా- భర్తల సంబంధాన్ని ఆయన ఇలా వివరించారు.

భార్యా-భర్తల నడుమ మూడు రకాల సంస్కారాల వలయముంటుంది.

**1) సాత్విక్ సంస్కారాలు**

కుటుంబంలోని భార్య వల్ల సాత్విక్ సంస్కారాలు అబ్బుతాయని మహారాజ్ అన్నారు. సాత్విక్ సంస్కారాలు నిర్మలమైనవి, పవిత్రమైనవి, చాలా తేలికైనవీ అని ఉపసనీ వర్ణించారు.

సాత్విక్ సంస్కారాలు సంసారాభివృద్ధికి, ఇంట్లో పిల్లల అభివృద్ధికి దోహద పడతాయని మహారాజ్ పేర్కొన్నారు.

**2) రాజసిక్ సంస్కారాలు**

ఇక రెండవది – రాజసిక్ సంస్కారాలు. ఇది ప్రాపంచికంగా సమాజంలో తిరుగాడే భర్త వల్ల సంసారంలో ప్రవేశిస్తాయన్నారు. ఇవి భారమైన సంస్కారాలన్నారు.

**3) తామసిక్ సంస్కారాలు**

ఇక కడపటిది – ఆఖరిదీను. తామసిక్ సంస్కారాలు సామాజికంగా చేసే తప్పొప్పుల వల్ల సంక్రమిస్తాయి. ఇవీ మరింత బలమైనవి- భారమైన సంస్కారాలు అని మహారాజ్ అభివర్ణించారు.

భార్యా భర్తల అనుబంధం 1920 నాటి పరిస్థితులననుసరించి ఉపాసనీ గ్రంథంలో ఏమన్నారంటే సంసారంలో భార్య సాత్విక్ సంస్కారాలును తమ ఇంట్లో పెంపొందిస్తుంది.

సాత్విక్ సంస్కారాలు చాలా తేలికైనవి. స్వచ్ఛమైనవీను. ఈ సంస్కారాలు ఆధ్యాత్మిక ఉన్నతిని, ప్రశాంతతను సంసారంలో కలగజేస్తాయన్నారు.





తమ వృత్తిపరంగా సమాజంలో తిరుగుతూ, పలువురిని సంప్రదించడం ద్వారా- తమతో తీసుకువచ్చే అనే సంస్కారాల భారం, ఇంట్లో భార్య వల్ల పెంపొందే సాత్విక్ సంస్కారాలు ఆధ్యాత్మిక వాతావరణంలో పూర్తిగా మునిగి, కరిగి పోతాయని ఉపాసనీ వివరించారు.

అలా చెప్పుకొస్తూ, ఉపాసనీ మహారాజ్ సంస్కారాలపై మరింత వివరణను- ఇలా చెప్పడం కొనసాగించారు.

**అదేమంటే, మహారాజ్ ఆశ్రమంలో నెలకొన్న ప్రశాంత, ఆధ్యాత్మిక వాతావరణంలో తన చుట్టూతా గల సుమారు 70 మంది 'ఆశ్రమ కన్య'లు యావత్ సమాజానికి అవసరమయ్యే సాత్విక్ సంస్కారాలు వెదజల్లుతున్నారని ఉపాసనీ ముగించారు.**

యావత్తూ ప్రపంచంలో జరుగుతున్న అనేక యుద్ధాలు, మరి ఇతర రకాల రోగాలు, సమస్యలు, ఇబ్బందులు అన్నీ ఇక్కడ ఉత్పత్తయ్యే సాత్విక్ సంస్కారాల దిశ వైపు ఆకర్షితమవుతున్నాయన్నారు.

ఆ భారసంస్కారాలన్నీ ఇక్కడ కనుమరుగైపోతున్నాయన్నారు.

ఐతే, ఈ విషయాలన్నీ మహారాజ్ ఆశ్రమ కన్యలకు ముందుగానే తెలుసా?

వారికి ఈ విషయమై ఏమైనా అవగాహన వుందా? అంటే, మహారాజ్ ప్రస్తావించలేదు.

అనంతరం – మహారాజ్ ప్రవచనాలను – మెహెర్‌బాబాతో ఉన్న మెహెరా మణి, డా॥గోహెర్, మరి ఇతర స్త్రీ మండలికి, స్త్రీ మండలి ఆవశ్యకతకు నేను అన్వయించుకున్నాను.

ఇదంతా ఇంగ్లాండు దేశీయుని, ఇంగ్లీషు వాని అభిప్రాయం. ఆయన జనవరి 2008లో చేవ్రాలు చేసిన వ్యాసమిది. గ్లో- పత్రికలో ప్రచురితమైంది.

ఇంగ్లాండు వాని వివరణ మరి సమ్మతమేనా??

# బాబాలో ఐక్యం

**సామల రాజమల్లయ్య గారి కుమారుడు వాసుదేవ్ గారి భార్య అరుంధతి 2011 ఆగస్టు 19న అకస్మికంగా బాబానామం జపిస్తూ బాబాలో ఐక్యమయ్యారు.**

**సిరిసిల్ల బాబా సెంటర్ ప్రేమికులు ఆమె ఆత్మకు శాంతి కలగాలని అవతారుడిని ప్రార్థించినట్లు స్థానిక బాబా ప్రేమికులు ఒక ప్రకటనలో తెలిపారు.**

# నిర్యాణము

ఖమ్మం సెంటరు బాబా ప్రేమికుడు శ్రీ టి.కె.సింగ్ 09.08.2011 న గుండె జబ్బుతో ఆకస్మికముగా బాబాలో ఐక్యమయ్యెను. ఖమ్మం సెంటరు ప్రేమికులు ఒక నిముషము మౌనము పాటించి వారి ఆత్మకు శాంతి ప్రసాదించమని బాబాను ప్రార్థించినట్లు శ్రీ ఆర్. రామచంద్రయ్య, ఖమ్మం ఒక ప్రకటనలో తెలిపారు.

# వెంకటరావుపేట సెంటరు నూతన కార్యవర్గము

కరీంనగర్ జిల్లా వెంకటరావుపేట బాబా సెంటర్ నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకున్నట్లు ఆ వివరాలను స్థానిక సెంటర్ అధ్యక్షులు ఒక ప్రకటలో తెలిపారు.

**గౌరవ అధ్యక్షులు:**శ్రీ తిప్పని లింగయ్య, **ముఖ్య సలహాదారులు:** శ్రీ గోనె ప్రకాష్‌రావు శ్రీ సింహరాసుల లింగన్న, **అధ్యక్షులు:** శ్రీ తిప్పని దమ్మయ్య, **ఉపాధ్యక్షులు: శ్రీ బత్తుల గట్టయ్య, శ్రీ ఇండ్ల రమేష్, కార్యదర్శి:** శ్రీ అంకతి లక్ష్మయ్య, **సంయుక్త కార్యదర్శి:** శ్రీ బండి కృష్ణయ్య, శ్రీతోట కొమురయ్య, **కోశాధికారి:** శ్రీ బత్తుల సత్తెయ్య (అదిలాబాద్ జిల్లా, లక్సెటుపేట మరియు వెంకటరావుపేట మెహెర్‌బాబా సెంటరు.)

**సభ్యులు:** 1.శ్రీ తోట రాజయ్య 2.శ్రీ తోట మల్లేశు 3. శ్రీ అంకటి చిన్న లచ్చన్న 4. శ్రీ నెల్కి రామయ్య 5.శ్రీ మేర్గు సత్తయ్య 6. శ్రీ గొర్ల రవీందర్ 7.శ్రీ వేమునూరి మల్లయ్య 8.శ్రీ నడిమెట్ల కిషన్ 9. శ్రీ బత్తుల రాజయ్య 10 శ్రీ. అడ్డగట్టు రాయమలు

# జి.సిగడాం కేంద్ర చతుర్థ వార్షికోత్సవం

అవతార్ మెహెర్‌బాబా జి. సిగడాం కేంద్ర చతుర్థ వార్షికోత్సవాన్ని 2011 ఆగస్టు 28, ఆదివారం స్థానిక పట్టు శాలీ కళ్యాణ మండపంలో మెహెర్ ప్రేమిక సహవాస్ నిర్వహిస్తునుట్లు శ్రీ డి.ఆర్.కె. గోపాలరావు, అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

# చల్లపల్లి విశేషాలు

06.08.2011, శనివారం యీనాయిపాలెం గ్రామం, మండల పరిషత్ స్కూలు నందు విజయవాడ అవతార్ మెహెర్‌బాబా సెంటరు అధ్యక్షులు డా॥ ఇ.యస్.ప్రభాకర్ వారి సతీమణి డా॥ శకుంతల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు శ్రీ పి.వి.రమణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ చుండూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. బాబా ప్రేమికులు బి.హెచ్.కేశవరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. 150 మందికి వైద్య పరీక్షలు జరిపి అవసరమైనవారికి నెలరోజులకు సరిపడ మందులను ఉచితంగా అందించినట్లు శ్రీ రమణరావు తెలిపారు.





# విజ్ఞాపన

శ్రీ హనుమాన్ బాబా, కదిరి సెంటర్ గత అరువది సంవత్సరాలుగా బాబా సేవలో వున్నారు. ఆయన 1952 నుండి బాబా సత్సంగ సేవలు నిర్వహిస్తునారు. 1954లో, తిరిగి 1965లో పూనా గురుప్రసాద్‌లో మెహెర్‌బాబాను దర్శించుకున్నారు. ఆయన మెహెర్‌బాబా పంచసద్గురువులతో కూడిన ఫోటోలను రూపొందించారు. 1967లో మచిలీపట్నంలో బాబా అన్నదాన, గంజి కేంద్రము స్థాపించి పేదల కొరకు విశిష్ట వైద్యసేవలు అందిచారు.

అనంతపురం జిల్లా కదిరి సెంటర్‌లో గత రెండు దశాబ్దాలుగా బాబా సెంటరు కార్యదర్శిగా, రాయలసీమలో పలుచోట్ల బాబా సత్‌సంగ్, సహవాస, సేవాకార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కాగా వారు గత కొన్ని నెలలుగా అనారోగ్యముగా శరీరము పూర్తిగా వశము తప్పి నిస్సహాయ స్థితిలో వున్నారు.

హనుమాన్ బాబా నేడు తీవ్ర అనారోగ్య దీనస్థితికి దిగజారినాడు. ఈ సమయంలో మెహెర్‌బాబా ప్రేమికులందరూ పరిపూర్ణ ప్రేమ విశ్వాసములతో ఆయనను ఆదరించేలా తమ తక్షణ కర్తవ్యంగా తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు. మరిన్ని వివరాలకు చిరునామా: (శ్రీ కె.హనుమంతరావు (బాబా), అవతార్ మెహెర్‌బాబా అన్నదాన గంజికేంద్రం, రాజేంద్రప్రసాద్ వీధి, రామకృష్ణ ధ్యాన మందిరం ప్రక్కన, కదిరి పోస్ట్, అనంతపురం జిల్లా – 515 591 సెల్: 94915 07775 అని తెలియజేశారు.

# వధువు కావలెను

శ్రీ మాధవపెద్ది జయరావు, శ్రీమతి పద్మజ జయరావు గార్ల జేష్ఠ కుమారుడు చి॥ మెహెర్ కిషోర్‌కు అనుకువగల వధువు కావాలని తెలియజేశారు.

**వరుని వివరాలు – పేరు:** మెహెర్ కిషోర్ మాధవపెద్ది.

**పుట్టిన తేది:** 17.1.1979, పుబ్బ, 3వ పాదం, **గుంటూరు జిల్లా.**

**ఉద్యోగం:** విప్రో సంస్థలో ఫైనాన్సియల్ అనలిస్టుగా గత ఐదారేళ్లుగా పనిచేస్తున్నాడు.

**చదువు:** బి.కాం, యం.బి.ఏ., **ఎత్తు:** 6.2, పసిమి ఛాయతో వుంటాడు.

**గోత్రం** – భారద్వాజస, వైదీకి, వెలనాడు.

**మరిన్ని వివరాల కోసం–** కేరాఫ్ – ఎడిటర్, మెహెర్‌బాబా,

**Ph:** 99595 53218, 98481 77817

**Email: malladisukku@gmail.com** సంప్రదించగలరు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

***(గత సంచిక తరువాయి)***

బాబావారి దైవీరూపం మనోఫలకం పైకి ఎలా వస్తుంది.

అందుకు ఏం చేయాలి? ఈ చిక్కు ప్రశ్నలకి బాబావారే స్వయంగా జవాబిచ్చారు. బాబావారు రోజూ ఎన్నో పనులు చేస్తుంటారు కదా.

వాటిని గుర్తు చేసుకోమన్నారు.

బాబావారు ఇక్కడికీ, అక్కడికీ తిరుగుతుంటారు.

ఆశ్రమానికి వచ్చిన కొత్తవారికి దర్శనం ఇస్తుంటారు.

చిన్న పిల్లల్ని ముద్దాడతారు. ఆలింగనం ఇస్తుంటారు. కాసేపు కుర్చీలో విశ్రాంతి తీసుకొంటారు. అప్పుడప్పుడూ ప్రవచనాలు చేస్తూవుంటారు. ఒక్కోసారి గ్రాం ఫోను పాటలు వింటూ కనిపిస్తారు.

ఇలా రకరకాల పనులు చేస్తున్న బాబావారిని చూసే వుంటారు

కాబట్టి, వీటిని గుర్తుచేసుకొంటే ఏదో ఒక బాబా రూపం మనోనేత్రం ముందు ప్రత్యక్షమవుతుంది. ఒక్కోసారి బాబావారి దివ్య సుందర రూపం మనోనేత్రం ముందు కనబడగానే దానిపైనే మనస్సుని లగ్నం చేయాలి. బాబావారిపై మీకున్న ప్రేమాభిమానాల్ని రంగరించి మరీ ఆ దివ్య సుందర రూపాన్ని తనివితీరా చూడండి. ఇలాచేస్తే, తమ రూపంపై మనస్సుపెట్టి ధ్యానం చేయటానికి వీలవుతుందని బాబావారు శెలవిచ్చారు. గంటల తరబడి ఏకాగ్రత చెదరదన్నారు. ఈ సంగతిని మరచిపోవద్దన్నారు. సదా గుర్తుంచుకోమన్నారు.

'నన్ను స్మరించండి. నాపై మనస్సును పెట్టండి' అన్నారు. నేను మీకు ఎలా గుర్తుంటే, ఆ రూపంపైనే ధ్యానం చేయండి అన్నారు. అది ఏ రూపమయినా ఫరవా లేదన్నారు. అది ఏ గుర్తు అయినా ఒక్కటేనన్నారు. బాబావారి నడక కావచ్చు. బాబావారి సంజ్ఞలు కావచ్చు. వారి ముఖకవళికలు కావచ్చు. అవి ఏవయినా అవి బాబావారిని గుర్తుకి తెస్తాయి కదా! అంతకంటే ఇంకేమికావాలి. మీకు గుర్తుకువచ్చాక రూపంపైన మనస్సు పెట్టి ధ్యానం చేయండి అని బాబావారు ధ్యానం రహస్యాన్ని పిల్లలకి అర్థమయ్యేలా వివరించారు.





ఆలోచనలు వస్తే రానీండి. వాటి గురించి పట్టించుకోకండి అని హితవు పలికారు.

ధ్యానం చేసే విధానాలని నేర్పుతానన్నారు. ఇందుకోసం కొంతమంది మండలివారినీ, ప్రేమాశ్రమం పిల్లల్నీ ఎంపిక చేస్తాను అన్నారు.

ధ్యానం వల్ల మనస్సు సంతోషంతో గెంతులు వేయాలి. ఆనందంతో నిండిపోవాలి అంతేకాని ఎందుకువచ్చింది బాబా అనిపించకూడదు అన్నారు.

ధ్యానానికి అనువైన మూడు ఆసనాలని వేసి చూపించారు.

క్రీస్తుగా అవతరించినప్పుడు నేనీ ఆసనాలిని ఒక దొంగకి చూపించాను అన్నారు.

ఎవరా దొంగ, ఏమా కథ చెప్ప లేదు.

తెల్లవారుఝాముననే లేచి ధ్యానం చేయటం మంచిదన్నారు.

నాలుగు నుంచి ఆరు గంటల వరకు ధ్యానానికి మంచి సమయమన్నారు.

రాత్రిని నాలుగు భాగాలుగా విభజించి, ఈ నాలుగు భాగాలలో ఎవరు నిద్రపోతారో, ఎవరు మెళకువగా వుంటారో చెప్పారు.

మొదటి భాగంలో చాలామంది పడుకొంటారు. రెండవ భాగంలో అర్థరాత్రి వరకూ వినోదపురాయుళ్ళు, తిండిపోతులు మెళుకువగా వుంటారు. మూడవ భాగంలో అర్థరాత్రి దాటాక దొంగలు మెళుకువగా వుంటారు. నాలుగవ భాగంలో ఉషోదయం వరకు ఋషులు మెళుకువగా వుంటారు అని బాబావారు పేర్కొన్నారు.

యోగులు ధ్యానం చేస్తారా వివరించండి బాబా అని ఒక కుర్రాడు అడిగాడు.

యోగి ధ్యానం చేసే పద్ధతి వేరు. ఇప్పటి దాకా భీవా కోసం చెప్పిన ధ్యాన ప్రక్రియ వేరని చెప్పారు.

భగవంతుడిని సాకార రూపంలో కానీ, నిరాకార రూపంలో కానీ, అనంత చైతన్య మూర్తిగా కానీ చేసే ధ్యానం వేరు. ఈ ధ్యానం భగవత్ప్రేమతో చేసేది. ఇందువల్ల మాతృ మదితో సాధకుడు ఏకమవుతాడు. ఈ ధ్యాన సాధన వల్ల భగవత్ప్రేమ పెల్లుబుకుతుంది. సర్వే సర్వత్రా వ్యాపిస్తుంది. ఇది యోగులు చేసే ధ్యానం వల్ల సాధ్యంకాదు. యోగులకి ధ్యానం వల్ల సమాధి దశ మాత్రమే సంప్రాప్తిస్తుందని బాబావారు పేర్కొన్నారు.

**-సశేషం.**

# Meher Baba New Life
# క్రొత్త జీవితం



1949– 52 మధ్యకాలంలో మెహెర్‌బాబా నవజీవనం పేరిట ఒక క్రొత్త జీవిత విధానాన్ని గడిపారు. అంతక్రితం అంటే 1937 నుండి 1949 దాకా కొన్ని వేల మైళ్ళు ప్రయాణం చేసి మస్తులనే భగవదోన్మత్తులను కలిసారు. ఎంతెంత దూరవెూ, ఎన్ని వ్యయ ప్రయాసలకో ఓర్చి ఎందరో మస్తులతో బాబా సాంగత్యం చేశారు. కేవలం ఐదు సంవత్సరాలలో అంటే 1941 నుండి 1946వ మధ్యకాలంలో బాబా సుమారు 75 వేల కిలో మీటర్లు ప్రయాణించి 20 వేల మందికి పైగా మస్తులను కలిసారు. మస్తుల సాంగత్యం కోసం బాబా అడవులలో కాలిసడకన నడిచారు, కొండ గుట్టలలో, మారుమూల కుగ్రామాలు, మురికివాడలు ఇలా ఒకటేమిటి మస్తులనేవారు ఎక్కడ





వున్నారని తెలుసుకుంటే అక్కడకల్లా వెళ్ళి వారిని కలిసారు. ఈ ప్రయాణ సమయంలో చెట్ల క్రింద, రైల్వే ఫ్లాట్‌ఫారాలపైనే ఎక్కువగా విశ్రాంతి తీసుకున్నారు. రేయనక పగలనక వానల్లో, చలిలో, మండుటెండల్లో కేవలం ఒక్క మస్తుని కలవాలన్నా అలా అలుపెరగక తన లక్ష్యాన్ని ఆయన చేరుకున్నారు. 1943లో కోల్‌కత్తాలో సంభవించిన మహా కరువు కాలంలో అకలితో అలమటించే ఎందరో అన్నార్తులకు బాబా అన్నదానం చేశారు. విశేషం ఏమంటే బాబా చేసిన ఈ ప్రయాణాలన్నింటిలో ఆయన ఎలాంటి ప్రచార పటాటోపం లేకుండా, ఆయన ఎవరో కూడా తెలియజేయని దాదాపు మారు వేషధారణలో తన సహాయాన్ని భగవదన్వేషకులకు, అన్నార్తులకు ఆయన ఆపన్న హస్తం అందించారు. మహర్షులు, మహాత్ములు ఆయన ఎలావున్నా మెహెర్‌బాబా ఎవరో తెలుసుకుని, ఆయన దర్శనంతో తమ జన్మ చరితార్థమైందని సంతోషించారు. బాబా జరిపిన మస్తుల కార్యక్రమం గురించి చాలా వివరంగా **బాటసారులు** అని తెలుగులో, ఇంగ్లీషులో **WAYFARERS** అనే గ్రంధాలలో సవివరంగా లభిస్తుంది. వీలు చిక్కితే ఈ పుస్తకాలు ఒకసారి చదివితీరాలి.ఐతే, మస్తుల కార్యక్రమం 1937 –1949 లలో పూర్తయ్యాక, బాబా తిరిగి నవజీవనం పేరిట మరో కష్టతరమైన జీవన విధానానికి శ్రీకారం చుట్టారు. ఇదొక సత్య జీవిత విధానం. ఈ విధానంలో కొద్దిమందిని మాత్రమే ఎంపిక చేసుకుని వారితో ఈ కఠిన జీవితాన్ని గడిపారు. ఈ విధానంలో అనేక నియమాలు పాటించాలని బాబా ప్రకటించారు. అందులో ప్రధానంగా తనతో ఈ క్రొత్తజీవిత విధానం అవలంబించేందుకు అభిలషించేవారు ఎటువంటి పరిస్థితుల్లో అబద్దాలు ఆడరాదు. కోపం ప్రదర్శించ రాదు. డబ్బులు ముట్టుకోరాదు. ధనార్జన నిషిద్ధం. కడుపు నింపుకోవడానికి భిక్షాటన చేయ్యాలి. కామం, క్రోధం ఏ మాత్రం ప్రదర్శించరాదు.ఎవరికీ హాని తలపెట్టరాదు. చాడీలు, పితూరీలు మాట్లాడ కూడదు. ఎలాంటి గౌరవ సత్కారాలు చేపట్టరాదు. ఎలాంటి కష్టాలు ఎదురొచ్చినా నిజం మాత్రమే చెప్పాలి. ఎలాంటి విపత్కర పరిస్థితులు, కష్టాలు, నష్టాలు, ఎదురయినా ముఖాన చిరునవ్వు చెదిరిపోరాదు. ఎట్టి పరిస్థితుల్లోనైనా చిరునవ్వుతో వుండాలి.

బాబా ఈ నవజీవన విధానం గురించి 1949 జనవరి నెలనుండీ తన దగ్గరగా వున్న మండలివారితో, తనను కలుసుకున్న ప్రేమికులతో తరచు చెబుతూనే వున్నారు. ఇష్టమైనవారు మాత్రమే ఈ జీవితంలో పాలుపంచుకోవాలని ఆహ్వానించారు. ఈ జీవితంలో పాల్గొని తిరిగి బ్రతికి వస్తామో లేదో కూడా తెలియదని స్పష్టంగా చెప్పారు. కష్టం అని భావించక సిద్ధపడినవారినే ఈ విధానంలో పాల్గొనేందుకు అనుమతి లభిస్తుందని చెప్పారు.

ఈ విషయాలన్నీ ఆనాటి బాబా మండలి ప్రేమికులు ఒక చక్కని డైరీగా ఏ రోజు విషయాలను ఆరోజువి పదిలంగా ఒక పుస్తకంలో రాసి భద్రపరిచారు. వాటి ఆధారంగానే

ఇంగ్లీషులో లార్డ్ మెహెర్ గ్రంథంలో ఆనాటి విషయాలను ఉన్నది ఉన్నట్లు ఈ తరం వారికన్నట్లు ప్రచురించారు. ఆ వివరాలనే క్లుప్తంగా, అక్టోబరు మాసంలో బాబా సెంటర్లలో బాబా ప్రేమికులు కలుసుకున్నప్పుడు చర్చించుకునేందుకు, కనీసం ఆ వివరాలు ప్రస్తావించుకునేందుకు వీలుగా స్వేచ్ఛానువాదంలో ఈ సంచికలో మెహెర్‌బాబా పాఠకులకు క్రొత్త జీవితం శీర్షిక మెహెర్‌బాబా పాఠకులందరికీ అందించే చిన్ని ప్రయత్నం చేస్తున్నాం. తిరిగి అక్టోబరు సంచికలో నవజీవనంలో పాల్గొన్న వివరాలు క్లుప్తంగా ప్రచురిచనున్నాం.

దయచేసి పరిశీలించండి.

కళ్ళారా చూస్తేనే నమ్మలేని నిజాలివి. మెహెర్‌బాబా తన జీవితాంతం యావత్తు మానవాళి కోసం ఈ అవతారకాలంలో అహర్నిశం తన శరీరాన్ని కష్ట పెట్టారు. నవజీవనం చేపట్టిన సమయానికి బాబావారికి 55 సంవత్సరాల వయస్సులో వున్నారు. అయినా ఈ క్రొత్త జీవన విధానాన్ని రాబోయే తరాలవారందరి కోసం ఆయన గడిపారు,. ఈ విధానం ఇకపై నిరంతరం కొనసాగుతుందని, తన భౌతిక దేహ త్యాగానంతరం కూడా నవజీవనం ఆగదని ప్రకటించారు. ఈ జీవన విధానం చదువుతుంటేనే భయంలో ఒళ్ళు గగుర్పొడుస్తుంది. అనుభవించిన వారి విషయమెలావుందో కదా.

The New Life will live by itself eternally,
even if there is no one to live it. - Meher Baba

**.... .... ఇక పై బాబా మాటల్లో ....**

1949వ సంవత్సరం మొదట్నుంచీ అత్యంత కష్టతరమైన క్రొత్త జీవిత విధానం, నవజీవనం గురించి తన ప్రేమికులతో మాటల సందర్భంలో పలుమార్లు మెహెర్‌బాబా హెచ్చరించారు.

ఈ మేరకు 1949 జనవరి ఒకటో తేదీన ఒక సర్క్యులర్‌ను విడుదల చేశారు. The year 1949 marks an artificial end to an artificial beginning, and the Real Beginning to the Real End! అని స్పష్టంగా పేర్కొన్నారు.

అంతేకాదు 1949 చాలా కష్టకాలం.

అనేక సమస్యలు, మరి అనేకానేక పరీక్షలు ఎదుర్కోవల్సి వస్తుందని బాబా హెచ్చరించారు.

ఐతే ఇవేవీ బాబా మండలి ప్రేమికులకు సయితం ఆనాడు ఏమాత్రం బోధపడ లేదు. బాబా ఇంకా ఏమన్నారు – ఈ సమయంలో తనతోపాటు ప్రస్తుతం వుంటున్న 90 శాతం ప్రేమికులు తనని వదలి వెళ్ళిపోవాల్సి వస్తుందని, కేవలం పది శాతం మంది మాత్రం తనతో వుంటారని చెప్పారు.





ఆ తర్వాత 1949 ఆగష్టు 15 నుండి 20 దాకా మెహెర్‌బాద్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల నుండి, సుదూర ప్రాంతాల వారిని సయితం కొంత మందిని ఈ సమావేశానికి బాబా ఆహ్వానించారు.

ఇలా బాబా ఆహ్వానం పంపిన వారు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరారు. దూర ప్రాంతాల నుండి ఆహ్వానించిన వారిలో నారిమన్ దాదా ఛాంజీ, మెహెర్ జీ కరోవాలియా, మినూ ఖరస్ (పాకిస్థాన్) పాపా జస్సావాలా, గడేకర్, డా॥ ఘనీ, డబ్ల్యు. యస్. కేన్, హర్ జీవన్ లాల్ తదితరులున్నారు.

ఈ సమావేశాలకు మండలి వారందరూ హాజరుకావాలన్నారు.

ఆ సమయంలో మీరెంత బిజీగా వున్నా ఈ సమావేశాలకు తప్పక హాజరుకావల్సింది. ఆ తర్వాత మీకు నేను అందుబాటులో వుండక పోవచ్చని బాబా హెచ్చరించారు.

ఆగష్టు 15న తొలిరోజు సమావేశానికి బాబా మెహెర్‌జాద్ నుండి మెహెర్‌బాద్‌కు ఉదయం 7.15 కల్లా విచ్చేశారు.

ఆ రోజున ఎక్కువ మందికి వీలుగా వుండేలా బాబా 'గుజరాతీ'లో మౌనంగా ప్రసంగించారు. బాబా సంజ్ఞలను ఆదీ.కె.ఇరానీ అందరికీ తెలియజేశారు.

కాగా, బాబా మాటలను రామ్జూ ఇంగ్లీషులోను, విష్ణు – మరాఠీలో అనువదించారు. అలాగే పాశ్చాత్య బాబా ప్రేమికుడు ఫెరం వర్కింగ్ బాక్స్‌వాలా ఆనాటి సమావేశ విషయాలను షార్ట్ హాండ్‌లో రికార్డు చేశారు. బాబా ఫ్రెరంను ఉద్దేశించి, Stick to me like leech, and try not to miss anything that I say to anyone during these days."

నేను చెప్పే విషయాలను శ్రద్ధగా ఆలకించమన్నారు.

ఈ ఐదు రోజులలో ఇక్కడ చర్చించే విషయాలు, వాటిపై తీసుకునే నిర్ణయాలు అన్నింటినీ అందరికీ తెలియజేయడమౌతుంది. వాటిపై ఎవరికివారే తగిన నిర్ణయాలు తీసుకోవాలని బాబా అన్నారు.

ఇంకా బాబా ఇలా అన్నారు...

ప్రధానంగా మూడు విషయాలు:–

1) అక్టోబరు ఒకటో తేదీ తర్వాత కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల నేను ఎవరికీ ఎలాంటి సహాయం అందించలేని నిస్సహాయుడినవుతాను. కాబట్టి ఆలోగానే చేతనయినంత మేర మండలి సభ్యులందరికీ తగిన ఏర్పాట్లు చేయాలని, ఆ తర్వాత నేనెలాంటి సహాయం అందించలేనని, ఎలాంటి భౌతిక సహాయం ఎవరికీ అందించనని బాబా స్పష్టం చేశారు.

2) రెండవది ఏమంటే నేను కొద్ది మందిని మాత్రమే నాతో, నా దగ్గరగా వుండేందుకు అనుమతిస్తాను. వారు కూడా నేను పేర్కొనే నియమాలన్నింటికీ సంసిద్ధులుగా వున్నవారు, వారంతట వారుగా వారి విషయాలపై పూర్తి బాధ్యతలు తీసుకునే వారిని మాత్రం నాతో

వుండేందుకు అనుమతిస్తాను. మిగిలిన వారందరికీ నేను దూరంగా వుంటాను.

3) మూడవ ప్రధాన విషయమేమంటే మెహెరాబాద్ – పింపల్‌గాం లలోని నా స్థిర చరాస్థతులన్నింటినీ అమ్మివేస్తానని బాబా ప్రకటించారు.

నేనెంతో కాలంగా ఎదురు చూస్తున్న సమయం ఇప్పుడు ఆసన్నమైంది. నేనెంత నిస్సహాయుడినో, ఎంతమంది మండలివారు నాతో వుంటారో – తదితర విషయాలను ఈ సమావేశాల్లోని చర్చనీయాంశాలని బాబా అన్నారు.

సాధారణంగా బాబా వారి సమావేశాల్లో హాజరయిన ప్రేమికులు వారికి బాగా వచ్చిన భాషలో బాబాను ఉద్దేశించి మాట్లాడేవారు. కానీ ఈ దఫా ఈ సమావేశంలో బాబా అందుకు విరుద్ధంగా, సమావేశంలో వున్న బాబా ప్రేమికులు అందరికీ అర్ధమయ్యే భాషలో మాట్లాడాలని బాబా సూచించారు.

ముందుగా అలోబాజీ లేచి తన సందేహాలను పర్షియన్ భాషలో చెప్పబోతే, బాబా ఆయన్ని వారించి, నీకెంత మేరకు వస్తే అంత వరకు హిందీలో మాట్లాడాలని కోరారు. ఈ సమావేశంలో జరిగే విషయాలు అన్నీ అందరికీ బాగా అర్ధమవ్వాలనీ, ఎలాంటి రహస్యం, గోప్యం ఉండరాదని బాబా అన్నారు.

మరో సమయంలో పాపా జస్సావాలా లేచి తన వ్యక్తిగత విషయాలను ఒక చిన్న చీటీపై రాసి బాబాకు అందిస్తే, బాబా దాన్ని అందరి ఎదుట గట్టిగా చదివించి – ఇక్కడ ఎలాంటి అరమరికలకు తావుండదని మరోమారు స్పష్టంచేశారు.

ఈ సమావేశపు రోజుల్లో తనపై భౌతికావసరాలకై ఆధారపడినవారి గురించి తీవ్రంగా చర్చించారు.

దిగువ – ఎగువ మెహెరాబాద్‌లలో తనపై ఆధారపడివున్న వారందరికీ తగిన సహాయం ఎలా అందించాలనే విషయమై విస్తృత చర్చలు బాబా జరిపారు.

ఈ సమావేశపు తొలిరోజు నుంచీ తమ చర, స్థిరాస్తులన్నింటినీ అమ్మివేసి వచ్చే నగదును తనపై ఆధారపడిన వారికి, నవ జీవనంలో పాల్గొనకుండా తనకు దూరంగా వుండేవారికి వారి అవసరాల నిమిత్తం అందజేయాలన్నది బాబా తన ప్రయత్నంగా పేర్కొంటారు.

అహ్మద్‌నగర్, మెహెరాబాద్, మెహెరాజాద్‌లలో వున్న తమ యావదాస్తినీ, కార్లు, జనరేటర్లు, పశువులు మరి ఇతర ఆస్తిపాస్తులన్నింటినీ అమ్మివేయాలని ప్రకటించారు. తన పేరుమీద ఎలాంటి ఆస్తి వుండరాదని, కేవలం మెహెరాబాద్ కొండపై తను గతంలోనే నిర్మించుకున్న సమాధి మినహా – మిగిలినవన్నీ అమ్మివేయాలని బాబా ప్రకటించారు.

అంతేకాదు, ఈ యాత్రలో తానెక్కడ దేహం వదిలినా, తన దేహాన్ని మెహెరాబాద్ సమాధిలోనే భద్రపరచాలని చాలా స్పష్టంగా పేర్కొన్నారు.

నా ఆస్తిపాస్తులు అమ్మివేయగా వచ్చే నగదు, తనకు కానీ, తనతోపాటు నవజీవనంలో





పాల్గొనే వారికి ఆ డబ్బుతో పనిలేదని బాబా స్పష్టం చేశారు.

నాపై ఆధారపడిన వారిని ఉన్నఫళంగా నన్ను వదిలిపొమ్మంటే కుదరదు గాన, వారికి తగిన ఆర్థిక స్థోమత చూపాలన్నదే తన లక్ష్యమని బాబా అన్నారు.

ఈ విషయాలన్నింటిపై మీ అభిప్రాయం నిక్కచ్చిగా చెప్పండి.

అంతా నీ ఇచ్ఛ.

బాబా అంతా నీ ఇష్టం, అని ఇలాంటి మాటలు మాట్లాడకండి అని బాబా ముందుగా హెచ్చరించారు. సరైన సలహాలు సూటిగా చెప్పపని కోరారు.

రాబోయే పదిరోజుల్లో తగిన నిర్ణయాలు తీసుకోవడం పూర్తికావాలి అని బాబా అన్నారు. అక్టోబరు 15 కల్లా ఈ పనులన్నీ పూర్తికావాలని బాబా నిర్ణయించారు.

అంతేకాదు గతంలో స్త్రీ మండలి పక్షాన, పురుష మండలి సభ్యుల పక్షాన రూపొందిన వీలునామాలన్నీ కూడా రద్దు చేసినట్లు బాబా ప్రకటించారు.

ఈ వీలునామాలన్నింటినీ ఒక్కోటొక్కటిగా రెండు ముక్కలుగా చింపి, వాటిని గుర్తుగా దాచి పెట్టమన్నారు. మెహెర్ పబ్లికేషన్స్ ప్రచురణ సంస్థను సయితం మూసివేసినట్లు ప్రకటించారు.

బాబా ప్రేమికులు సరోష్, నారిమన్, మెహెర్‌జీలు తదితరులు చాలాకాలంగా పలు వ్యాపారలావాదేవీల్లో ఆరితేరినవారున్నారు.

గతంలో కూడా వీరు మెహెర్‌బాబాకు ఇతోధికంగా పలు సందర్భాలలో అవసరమైనప్పుడు ఆర్థిక సహాయం అందజేశారు.

ఆస్థుల అమ్మకాలు, కొనుగోళ్ళులలో వీరికి మంచి అనుభవం వుంది.

ఈ విషయమై తొట్టతొలుతగా సరోష్ ముందుకొచ్చి, బాబాతో వుంటున్న పురుష, స్త్రీ సభ్యుల పరివారానికి సంబంధించిన పూర్తి బాధ్యత తాను స్వీకరిస్తున్నట్లు ప్రకటించాడు.

నారియన్, మెహెర్‌జీలు మెహెరాబాద్, మెహెరాజాద్‌లలోని భూములు ఇతర ఆస్తులను స్వాధీన పరచుకునేందుకు అంగీకారం తెలిపారు.

వీటిని గొప్ప పవిత్ర ప్రదేశాలుగా తాము భావిస్తున్నామని వారు చెప్పారు.

అందుకు బాబా అంగీకరిస్తూ, రాబోయే రోజుల్లో అక్కడి భూములకి మంచి ధర లభిస్తే, ఎలాంటి సంకోచం లేకుండా అమ్మివేయమని బాబా సూచించారు.

అమ్మివేయడమే మా ధ్యేయమైతే, వాటిని మేం ఎందుకు తీసుకుంటామని, విధేయతతో నారియన్ బాబాతో అన్నాడు.

ఏదిఏమైనా – ఆ ఆస్తులన్నీ ఇకపై మీవి. నాకెలాంటి సంబంధం లేదు. మీ ఇష్టం వచ్చినట్లు వాటిని వినియోగించండని బాబా అన్నారు.

ఆ మాదిరిగా, చివరాఖరకు మెహెర్‌జీ దిగువ మెహెరాబాద్, సరోష్ ఎగువ మెహెరాబాద్, నారిమన్ మెహెరాజాద్‌లను స్వాధీనపరచుకున్నారు.

ఆ దరిమిలా వారి పేర్ల మీద ఆస్థులను ట్రాన్స్‌ఫర్ చేస్తూ రిజిస్టర్ చేయించారు.

మూడువ రోజున సమావేశంలో ఆగష్టు 17న, సమావేశానికి హాజరయినవారిని మూడు గ్రూపులుగా చేసి, ఎవరు ఏ విభాగంలో వుండేందుకు ఇష్టపడతారో వారి శక్తి, ఆసక్తి మేరకు ఎంపిక చేసుకోవల్సిందిగా కోరారు.

మొదటి గ్రూపు: నేను విధించే నియమ నిష్టలకు తు.చ తప్పక అమలు చేసేందుకు సిద్దపడగల్గినవారు తనతో రాగల్గినవారు మొదటి గ్రూపులో వుంటారని బాబా అన్నారు.

రెండవ గ్రూపు: బాబా వెంట నవజీవనంలో పాల్గొనలేకపోయినా, స్థానికంగా ఏదైనా దొరికిన నౌకరీ చేసుకుంటూ, వచ్చిన ఆదాయంలో కొంతభాగం తనపై ఆధారపడిన వారికి సహాయం అందించగల్గినవారు, మరియు బాబా ఆదేశాలు పాటించగలమని హామీ ఇవ్వగల్గినవారిని రెండవ విభాగంలో వుంటారని బాబా అన్నారు.

మూడవ విభాగములో – బాబాతో ప్రయాణించ లేని వారు, ఎటువంటి నౌకరీ చేసి ఆదాయం పొందలేని వారు, బాబా ఆదేశాలు ఇచ్చినా పాటించలేని వారు – ఈ వర్గంలో చేరాలని బాబా సూచించారు.

ఈ విషయమై బాబా ఉదాహరణలతో వివరించి, ఎవరెవరు తనతో రాగలరో – రాలేరో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవల్సిందని కోరారు.

1. బాబాతో ఈ నవజీవనంలో పాల్గొనడం ద్వారా ఆధ్యాత్మికంగా గానీ, ప్రాపంచికంగా గానీ ఎటువంటి ఉన్నతి లభించదని ముందుగా రాయించిన షరతులను బాబా పాశ్చాత్య బాబా ప్రేమికుడు డా॥ డాంకిన్ చేత చదివించారు.

2. ఆరోగ్యం సరిగ్గా లేకుంటే ఈ యాత్రలో పాల్గొన వద్దని ప్రకటించారు.

3. యాత్రలో పాల్గొనగోరువారు 1949 అక్టోబరు 16న బాబాతో ఈ యాత్రలో పాల్గొనడానికి సిద్ధపడాలని కోరారు.

4. ఎక్కువగా ఈ యాత్రలో బాబా కాలినడకన ప్రయాణిస్తారు. ఆయన ఎక్కడకెళ్ళినా వారితో ప్రయాణించేందుకు సిద్ధంగా వుండాలి.

5. ఈ యాత్ర సుఖవంతంగా వుండదు. ఎలాంటి సౌకర్యాలు అందుబాటులో వుండవు. 6. నవజీవనంలో బాబా మిమ్మల్ని ఆనందపరిచేందుకేమీ ప్రయత్నించరు. పైపెచ్చు మీరే ఆయన్ని ఆనందంగా వుంచేందుకు ప్రయత్నించాలి.

7. బాబా నజర్ మీపై వుంటుందని, తద్వారా మహత్యాలు, మీకు అనేక లాభాలు జరుగుతాయని ఆశించరాదనీ స్పష్టంగా చెప్పారు. 8. ఈ యాత్రలో బాబాకు అత్యంత విధేయతగా మెలగ గల్గాలి. యాత్రలో పాల్గొనువారు విధిగా

1. స్త్రీలను తాకరాదు 2. డబ్బులు ముట్టరాదు.
   ఎవరి నుండీ డబ్బు తీసుకోరాదు.
   మీ చేతులతో ఎవరికీ, బాబాకు సయితం డబ్బులు ఇవ్వరాదు.





3. రాజకీయాలు మాట్లాడరాదు.
4. కోపంతో ఎలాంటి మాటలు, పనులు చేయరాదు.
5. బాబా అనుమతి లేనిదే, ఎక్కడికీ వెళ్ళ రాదు.
   స్నానం, మంచినీళ్ళు త్రాగడం, కాలకృత్యాలకు ఈ నియమం వర్తించదు.
6. బాబా అనుమతిలేనిదే ఏమీ త్రాగరాదు, తినరాదు.
7. అబద్ధాలు ఆడరాదు. స్వచ్ఛంగా వుండాలి. ........

***

సెప్టెంబరు 26న మధ్యాహ్నం 2.30 ప్రాంతంలో మెహెర్‌బాబా తన యావదాస్థిని ముందుగా నిర్ణయించినట్లు సరోష్, మెహెర్‌జీ, నారిమన్ పేర్ల మీద మేజిస్ట్రేట్ ఎదుట పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చివేశారు.

అనంతరం సెప్టెంబరు 28, 29 తేదీలలో తనపై ఇంతకాలం ఆధారపడినవారి యోగక్షేమాలు అప్పజెప్పేందుకు బాబా స్వయంగా పూనే, ముంబాయిలకు వెళ్ళి అక్కడున్న ఆయన ప్రేమికులు పాపా జస్సావాలా, నారిమన్, ఆర్నవాజ్ తదితరులను కలిసి, అన్ని విషయాలు మరోమారు కూలంకషంగా చర్చించి తిరిగి మెహెరాబాద్‌కు విచ్చేశారు.

అక్టోబరు 10 న, తూర్పు – పశ్చిమ దేశాలలోని బాబా తన ప్రేమికులందరికీ తాను చేపట్టబోయే నవజీవనంకు సంబంధించి ఒక ప్రత్యేక సర్క్యులర్ పంపారు.

అందులో ఏమన్నారంటే, బాబా చేపట్టే ఈ నవజీవనంలో బాబా ఎక్కడ వున్నారు, ఎక్కడ ప్రయాణిస్తున్నారు, ఎక్కడ బస చేస్తున్నారు ఇత్యాది విషయాలు అందరికీ తెలుస్తాయి. ఇవేమీ గోప్యం కాదు. ఐనప్పటికీ నవజీవనంలో ఉండగా బాబాను అలాగే, బాబాతో వున్న ఇతర నవజీవనంలో పాల్గొంటున్న సభ్యులను ఎవర్నీ కలవకూడదు. వారెవరినీ కలుసుకునేందుకు, బాబావారిని దర్శించుకోవడానికి ప్రయత్నించరాదని పేర్కొన్నారు. అంతేకాదు, బాబాతో, బాబా ప్రేమికులతో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా నెరపరాదని బాబా ఆదేశించారు.

1949 అక్టోబరు 16న తెల్లవారుఝాముననే మెహెరాబాద్ నుండి బయలుదేరి ప్రస్తుతం కర్నాటక రాష్ట్రంలో వున్న బెల్గాం పట్టణానికి ప్రథమంగా వెళ్ళాలని నిర్ణయించారు. ఆనాటికి అవతారునికి 55 ఏళ్ళు నిండి సుమారుగా ఆరు నెలలు దాటింది. బాబాతో పాటు నలుగురు స్త్రీ మండలి సభ్యులు – మెహెరా, మణి, మెహరూ, గోహెర్ నవజీవనంలో పాల్గొన్నారు. పురుషమండలిలో 16 మంది సభ్యులున్నారు. మొత్తం 20 మంది మండలివారితో కల్సి బాబా బెల్గాంకు ప్రయాణమయ్యారు.

**(మరింత సమాచారం 2011 అక్టోబరు సంచికలో పరిశీలించ గలరు)**

**సశేషం**

# జోహార్ ఆదీ. కె. ఇరానీ

## 1903 సెప్టెంబరు 4 – 1980 మార్చి 4



ఆదీ. కె. ఇరానీ మెహెర్‌బాబా యొక్క శిష్యుడు & కార్యదర్శిగా మెహెర్‌బాబా పరివారంలో ప్రతి ఒక్కరికీ ఆయన సుపరిచితుడు. ఆయన మెహెర్‌బాబాను 1920వ దశకం నుండీ వెన్నంటి వున్నాడు. మెహెర్‌బాబా సేవా కార్యక్రమాల కోసం లక్షలాది రూపాయల విలువ గల తమ యావదాస్తిని బాబా పాదాల చెంత అర్పించాడాయన. ప్రస్తుతం అహ్మద్‌నగర్‌లో వున్న బాబా ట్రస్టు కార్యాలయ ప్రాంగణం, అలాగే ఎగువ దిగువ మెహెరాబాద్‌లలో అధిక భాగం స్థలం ఆదీ. కె. ఇరానీ కుటుంబీకులకు చెందినదే.

మెహెర్‌బాబా కోసమే జీవించి, మెహెర్‌బాబా కోసం సర్వ సమర్పణ చేసిన అదృష్టశాలి, ఆదీ. కె. ఇరానీ. ఆదీజీ బాబా వారి కోసమే జీవించాడు.

మెహెర్‌బాబాను సాక్షాత్తూ భగవంతునిగా ఆరాధించాడు. కలియుగావతారుడు





మెహెర్‌బాబా అని తన అనుభవపూర్వకంగా చాటిచెప్పాడాయన.

మెహెర్‌బాబాతో విస్తృతంగా పర్యటించాడు. మెహెర్‌బాబా అమెరికా పర్యటనలో ఆదీజీని స్థానికుడొకరు ఆదీతో మాట్లాడుతూ

– నేను నాస్తికుడను.

భగవంతుడు ఉన్నాడంటేనే నమ్మను.

అలాంటిది మెహెర్‌బాబా భగవంతుడని నేనెలా నమ్మగలను?

నీవెలా నమ్ముతున్నావో కదా? అని ప్రశ్నించగానే

– అదీజీ క్లుప్తంగా ఇలా అన్నారు.

మెహెర్‌బాబాతో నాకు గల నలభై సంవత్సరాల అనుభూతిని నాలుగు నిముషాల్లో నీకు చెప్పడం చాలా కష్టం.

– భగవంతుడు ఉన్నాడు.

– మెహెర్‌బాబానే భగవంతుడు.

యావత్తు ప్రపంచం ఒక్కటై మెహెర్‌బాబా యొక్క దైవత్వాన్ని శంకించినా, నా నిశ్చితాభిప్రాయంలో ఎలాంటి మార్పు వుండదు అని కుండబద్దలు కొట్టినట్లు ఆదీ జవాబిచ్చాడు.

ఆశ్చర్యం ఏమంటే, ఆ దరిమిలా ఆ అమెరికన్ నాస్తికుడు కూడా మెహెర్‌బాబాకు అత్యంత సన్నిహిత ప్రేమికుడయినాడు.

ఆదీ తల్లి గుల్మాయి. తండ్రి ఖైఖుస్రూ ఇరానీ. ఆ పుణ్య దంపతులకు 1903 సెప్టెంబరు 4న అహ్మద్‌నగర్‌లో ఆదీ జన్మించాడు. అహ్మద్‌నగర్, పంచగని, పూనేలోని దక్కన కాలేజీలలో ఆదీ చదువుకున్నాడు.

ఆదీ చదువుకునే రోజుల్లో బాబా ఆదీతో ఇలా అన్నారు.

నీవు చదువుకునే సమయంలో నీ మనస్సంతా చదువుమీద లగ్నం చేయి. చదువు అయిపోయి పుస్తకాలు ప్రక్కన పెట్టిన తర్వాత నా నామం గుర్తుపెట్టుకో అని బాబా ఆదీకి ఉపదేశించారు.

ఆదీజీ హార్మోనియం, సితార, వాయిద్యాలపై లయబద్ధంగా ఆలాపించేవారు.

మెహెర్‌బాబా తబలా, డోలక్‌లపై పాటలు పాడుతున్న సమయంలో ఆదీ బాబా పాటలకు వాయిద్య సహకారం అందించేవాడు.

ఐతే 1925 జూలై 10 తర్వాత బాబా తన మధుర కంఠంతో గానం నిలిపి వేశారు.

కఠిన మౌనంలో వున్నారు.

బాబా వారి ఆజ్ఞమేరకు ఆదీజీ ప్రాపంచిక జీవనానికి, ఐహిక సుఖాలకు మూలమైన గృహస్థాశ్రమంలో అడుగుపెట్టలేదు.

ఆజన్మ బ్రహ్మచారిగానే వుండిపోయాడు.

ఆదీ తల్లి గుల్మాయీ సద్గురువు ఉపాసనీ మహారాజ్ శిష్యురాలు.

ఆమె సుమారుగా 1918వ సంవత్సరం నుండీ సాకోరీలోని సద్గురు మహారాజ్ ఆశ్రమానికి తరచు వెళుతుండేది. ఆశ్రమంలోని సేవా కార్యక్రమాలలో ఆమె చురుకుగా పాల్గొనేది.

జొరాస్ట్రరు మతస్థురాలివై వుండి హిందూ గురువు మహారాజ్ వద్దకు తన తల్లి వెళ్ళడం ఆదీ ఇష్టపడేవాడు కాదు.

ఒక సందర్భంలో గుల్మాయి, సాకోరీ వెళ్ళ దలిచి ఆదీని తోడుగా రమ్మనమంటే ఆదీ తన మనస్సులోని మాటను చెప్పి, తాను ఆ ఆశ్రమ దరిదాపులకు కూడా రానని స్పష్టంగా చెప్పాడు.

అప్పుడు ఆదీ 7వ తరగతి పంచగనిలో చదువుతున్నాడు.

తన గురువును ఏమీ అనొద్దు. కేవలం నాకు తోడుగా రావల్సిందనీ, నీకు ఇష్టం లేకుంటే సాకోరీలో నన్ను దించి వెంటనే వెళ్ళిపొమ్మనమనీ తల్లి గుల్మాయి – ఆదీతో చెప్పింది.

అలాగయితే సరేనని తొలిసారిగా ఆదీ సాకోరీలో మహారాజ్ ఆశ్రమానికి వెళ్ళి, మహారాజ్‌ను దర్శించుకున్నాడు.

మహారాజ్‌ను తొలిసారిగా చూడగానే ఆదీ ఏమాత్రం ఆలోచించకుండా ఆయనకు పాదాభివందనం చేశాడు. అది లగాయితు ఆదీకి మహారాజ్‌పై గురు భావం, గౌరవం అధికమయ్యాయి.

మహారాజ్ కూడా తరచు ఆదీ క్షేమ సమాచారాలు కోరుతూ ఉత్తర ప్రత్యుత్తరాలు చేశారు.

ఆదీ పట్ల మహారాజ్ ఎంతో ప్రేమ, ఆప్యాయత కనబరిచేవారు.

ఆ దరిమిలా ఓ సందర్భంలో మహారాజ్ 1921 సెప్టెంబరు 30న మహారాజ్ ఆశ్రమంలో అప్పట్లో వుంటున్న మేర్వాన్ (Meher baba) దస్తూరితో ఆదీకి క్షేమ సమాచార లేఖ రాయించారు.

ఆ మాదిరిగా మేర్వాన్ దస్తూరితో తొలి లేఖ ఆదీ అందుకున్నాడు.

ఆ తర్వాత కొన్నాళ్ళకు 1922 ప్రాంతంలో ఆదీ తండ్రి అహ్మద్‌నగర్‌లో కట్టించిన సొంత ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి సద్గురు సాకోరీ ఉపాసనీ మహారాజ్‌ను ఆహ్వానించారు. ఆ సమయంలో మహారాజ్ వీరి ఇంట వారం రోజులున్నారు. వీరితో పాటు ఆనాడు సాకోరీ ఆశ్రమంలో మహారాజ్‌తో వుంటున్న మేర్వాన్ (Meher baba) కూడా ఈ గృహప్రవేశానికి హాజరయ్యారు. ఈ సమయంలో ఆదీ ఆరోగ్యం పాడయింది.





# ఆదీ, ఏరుచ్‌లు – భరత, లక్ష్మణులు

– మంత్రవాది బాలగంగాధర శాస్త్రి, (యం.బి.జి.)

నేను బాబా ప్రేమలోకి వచ్చాక, సో॥ ఆదీ కె.ఇరానీ, సో॥ ఏరుచ్ జెస్సావాలాలతో నాకెంతో సాన్నిహిత్యం ఏర్పడింది. ఆ మాటకొస్తే, బాబా ప్రేమికులు చాలా మందికి ఈ యిద్దరూ అత్యంత సన్నిహితులే అనొచ్చు. అవతార్ మెహెర్‌బాబాకు ఆదీ.కె.ఇరానీ ప్రధాన శిష్యుడు మరియు కార్యదర్శిగా ఉంటూ, బాబాను కలవాలనుకునే వారందరికీ సహాయపడేవారు. అయితే, సో॥ ఏరుచ్ మెహెర్‌బాబాకు వ్యక్తిగత సేవకుడిగా వుండేవారు. మౌనంలో వున్న మెహెర్‌బాబా సంజ్ఞలు ద్వారా ఇచ్చే ఆయన సందేశాలను ప్రేమికులకు అర్థమయ్యేలాగా వివరించే భగవంతుని స్వరం సో॥ ఏరుచ్.

ఆదీ కె.ఇరానీ, ఏరుచ్ గురించి తలుచుకున్నప్పుడల్లా, నాకు మనస్సులో శ్రీరాముని అవతారంలో, రాముని సోదరులు భరత, లక్ష్మణులు గుర్తుకు వస్తారు. శ్రీరాముడు తాను 14 సంవత్సరములు అరణ్యవాసంలో వున్నప్పుడు, భరతునికి రాజ్యాన్ని పాలించే అధికారం ఇచ్చాడు. రాముని **'పాదుకలు'** సింహాసనంపై పెట్టి, రాముడి పేరు మీద భరతుడు రాజ్యపాలన చేశాడన్న సంగతి మనందరికీ తెలుసు. ఆ రకంగా ఆదీజీ భరతుడితో పోల్చవచ్చని నా అభిప్రాయం. ఎలాగంటే, బాబాతో వెళ్ళేటప్పుడు మినహాయించి, ఎక్కువగా అహ్మద్‌నగర్‌లో వుంటూ, మెహెర్‌బాబా తరన ఆయన ప్రేమికులందరితో ఉత్తర – ప్రత్యుత్తరాలు చేయడం, ఆదీకి బాబా ఇచ్చిన ప్రధానమైన పని.

అలాగే, రాముడితో పాటు అరణ్యానికి వెళ్ళి, రాముడి అవసరాలు ఎప్పటికప్పుడు తీరుస్తూ ఒక వ్యక్తిగత సేవకుడిగా ఉన్న లక్ష్మణుడి మాదిరిగా, మెహెర్‌బాబా ఎక్కడికి వెళ్ళితే అక్కడికల్లా వెళ్తూ, ఆయనకు సేవలందించేవాడు సో॥ ఏరుచ్. లక్ష్మణుడికి – ఏరుచ్ గల సంబంధంలో వున్న మరొక గొప్ప విశేషం ఏమంటే ఇద్దరూ కూడా వివాహం చేసుకుని కూడా, బ్రహ్మచారులుగా తమ స్వామికి అంకితమై సేవలందించారు.

జ్వరంతో బాధపడుతుంటే మహారాజ్ స్వయంగా వైద్యం అందజేశారు.

కాగా, ఆదీకి పూర్తిగా జ్వరం నయమయ్యే వరకూ రాత్రీ – పగళ్ళు మేర్వాన్ (Meher baba) ఆదీ మంచం ప్రక్కనే వుండి అనేక సేవలు, సహాయం అందజేశారు. బాబా చేసిన సేవలు పట్ల ఆదీ అమితాశ్చర్యం, ఆనందంతో తన్మయుడైనాడు. దగ్గర బంధువులు సయితం ఈ మాదిరి ఆప్యాయత చూపి వుండరని ఆదీ భావించాడు.

ఆ మాదిరిగా 1920వ దశకంలోనే ఆదీ పూర్వజన్మ సుకృతం వల్ల అవతారునికి పూర్తిగా వశమయిపోయాడు.

ఇది ఇలా వుండగా ఉపాసనీ మహారాజ్ ఒక రోజున గుల్మాయి, గుస్తాద్‌జీ తదితర శిష్యులందరినీ పిలిచి, ఇకపై మీ అందరకూ గురువు – మేర్వాన్ అని ప్రకటించారు. అతను చెప్పినట్లు అనుసరించమనీ, నా ఆధ్యాత్మిక తాళం చెవి – మేర్వాన్‌కు అప్పజెప్పానని బహిరంగంగా ప్రకటించారు.

ఆ మాదిరిగా గుల్మాయి, ఆమె కుమారుడు ఆదీజీ తదితర కుటుంబ సభ్యులందరూ మేర్వాన్ – మెహెర్‌బాబాను విడువక ఆయన కొంగును గట్టిగా పట్టుకున్నారు.

మెహెర్‌బాబా మాటలను శిరసావహించే ఆదీజీ విధేయతకు సంబందించిన ఒక చిన్న సంఘటన ఇది.

ధనవంతుడైన ఆదీజీ తన తలపై ఎప్పుడూ టోపీ ధరించేవాడు.

ఒకనాడు సుమారు 30/– ఖరీదు చేసే, బెండుతో చేసిన, తేలికైన, అందమైన టోపీ పెట్టుకుని బాబాతో నడుస్తున్నాడు. సాధారణంగా ఆ రోజుల్లో మంచి టోపీ నాలుగైదు రూపాయలకే దొరికేది.

అలాంటిది అంత ఖరీదైన టోపీని ధరించిన ఆదీని, బాబా ఉన్నఫళంగా నీ తలపై పెట్టుకున్న టోపీని దగ్గర్లోని ముళ్ళపొదల్లోకి విసిరేయమన్నారు.

క్షణకాలం కూడా సంశయించ కుండా ఆదీ అవతారుని ఆజ్ఞను విధేయతతో పాటించాడు.

మెహెరుని పట్ల ఆదీ విధేయత, భక్తి, గౌరవంకు సంబంధించి అనేక దృష్టాంతాలు బాబా ప్రేమికులు అనేకం చెప్తారు.

మెహెర్‌బాబా సాక్షాత్తు ఈ యుగావతారుడు, భగవంతుడు – నమ్మి తరించమని, సాధికారికంగా ఆదీ – బాబా సహవాస్‌లలో అనర్గళంగా ప్రసంగించేవాడు.

మెహెర్‌బాబాతో సుమారు ఆరు దశాబ్దాలుకు పైగా నిరంతర సేవలందించిన ఆదీజీ 1980 మార్చి 4న గుంటూరులో బాబాలో ఐక్యమయ్యారు.

1980 మార్చి ఒకటి రెండు తేదీలలో గుంటూరులో మెహెర్‌బాబా దేవాలయ ప్రారంభోత్సవం, పెద్ద సహవాస్ కార్యక్రమం నిర్వహించారు. ఆ సమావేశాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆదీజీ, మార్చి 3న నిద్రలో వుండగానే, తీవ్ర గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు.

అనర్గళంగా అవతారుని సందేశాలపై ప్రసంగించే అద్భుత మూర్తి ఆదీజీ.

ఆంధ్రులందరికీ ఆత్మీయునిగా వున్న ఆదీ – బాబా ప్రేమికులందరికీ ప్రాత:స్మరణీయుడు. బాబా సేవలో ఆయన పునీతుడయ్యాడు.

ఎంతో ధన్యుడు. బాబా సేవలో పలువురికి ఆదీజీ ఆదర్శం కావాలి. ❀





# సార్ధకమయ్యె...

**– సామల రాజమల్లయ్య, సిరిసిల్ల**

సార్ధకమయ్యె నా బ్రతుకు
 శాంతి లభించెను, నిన్ స్మరింపగా
స్వార్ధము వీడిపోయె, తమ
 సన్నిధి జేరిన నాటినుండి, ధ
ర్మార్ధమె! నాదు జీవితము
 నంకితమిచ్చెద నేటి నుండి, మో
క్షార్ధము నిన్ను వేడెదను
 రా ప్రభు! నిత్యము మెహెరీశ్వరా!

పావనమయ్యె లోకములు
 పావనమయ్యెను జీవకోటియున్
పావనమయ్యె నీ పుడమి
 పావన మయ్యెను మానవాళియున్
పావన మయ్యె పూన పురి
 పావనమైతిని నీదు రాకచే
పావన నామధేయ! మహి
 పాప నివారణ! మెహెరీశ్వరా!

వందనమయ్య! నీకు, జన
 వందిత! ప్రేమిక చిత్తరంజకా!
వందనమయ్య! నీకు, భవ
 బంధ విమోచక! శాంతిదాయకా!
వందనమయ్య! నీకు, పర
 బ్రహ్మ! ప్రబోధక! క్రాంతి దర్శకా!
వందనమయ్య! నీకు, నిజ
 భక్త జనావన! మెహెరీశ్వరా!

సేకరణ... మెహెరీశ్వర శతకము నుండి ❀

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

**వాడికి** ఎదయినా పనిచేయమని చెబితే అదంతా ప్రతిమాట మళ్ళీ ఉచ్చరించేవాడు తను చేయవలసిన పని అదేనా అని స్థిరపరచుకో డానికన్నట్లుగా అసలు వాడు కూచున్నా నించున్నా వాడిని చూస్తేనే వాడివాలకమే నవ్వు పుట్టించేలా వుండేది. వాడిదగ్గరకు ఎవరైనా వెళ్ళి వానిని కనిపెడుతూ ఉండటం వానికి చాలాయిష్టం. ఒకానొక సంకరజాతి పెంపుడు కుక్క తన యజమాని సంతోషం కోసం ఏ వెకిలి పనులైనా చేస్తుంటుంది. అలాగే ఇతను ఎవరైనా చూస్తున్నారంటే ఏదో పిల్లచేష్టలు చేస్తూంటాడు. అతనికి శరీరం అంత సౌష్టవంగా ఉందంటే అనేకరకాల వ్యాయామం చేసెవుండాలి. మాట అనడం తడవుగా గమ్మునలేచి నిలబడి నవ్వుతూ కసరతుచేసే సాధకములు గబగబచేసి చూపెడతాడు.

ఆశ్రమ నివాసులందరి యెడల దయగా వుండి వారికి ఎంతో ఉపయోగంగా ఉండేవాడు. కావలసినప్పుడల్లా సిగరెట్లు బీడీలు తెచ్చిపెట్టడం అవి వాళ్ళకి అగిపుల్ల వెలిగించి అంటించి పెట్టడం ఇలాంటి చిన్నచిన్న పనులు చేసి పెడుతూండేవాడు. భగవంతుడెక్కడున్నాడని అడుగితే 'హృదయంలో ఉన్నాడు' అని చెప్పేవాడు.

పూనా, నాసిక్ పట్టణాల మధ్యను రోడ్డుమీద ఆలె అనే ఊరికి చెందిన చిన్నమనిషి వాసు దేవస్వామి. ఈ వృద్ధయోగి ఈ రకంలో రెండోవాడు. ఇతడు తన ఆధ్యాత్మిక అభ్యాసాల వల్లనే భగవంతుని పిచ్చిలో పడ్డాడు. ఇతన్ని చూస్తే జాలి కలుగుతుంది. పచ్చని అందమైన శరీరం. దగ్గరగా కత్తిరింప బడిన తెల్లటి వెంద్రుకలు, వంగిన నడుము, ఎడమకాలు ఎడమచేయి పక్షవాతం వచ్చి పడిపోయాయి. రెండుకాళ్ళూ వంగిపోయి మోకాళ్ళు పటేసేయి. ఇద్దరు ముగ్గురు మనుష్యులు కలిసి ప్రతిరోజూ స్నానానికి ఎత్తుకుని తీసుకెళ్ళవలసి వచ్చేది. కదిపితే పాపం మోకాళ్ళు చాలా బాధకలిగించేవి. ఏ ముఖ్యమైన పనికైనా కదిపినప్పుడల్లా ఎంతో బాధపడేవాడు.

అతను కాషాయగుడ్డలు కట్టుకునేవాడు. కొన్ని బొమ్మలంటే చాలా ఇష్టం. అవి ఎప్పుడూ తనదగ్గర పెట్టుకునేవాడు. మహాబలేశ్వరంలో ఉన్నపుడు తన దగ్గర బిడ్డలనాడించే గిలక ఒకటి పెట్టుకున్నాడు. ఇంకా రెండు బొమ్మలు, తల ఆడించే నల్లమచ్చలున్న తెల్లకుక్క, కర్రబొమ్మ ఒకటి, మూడో నాలుగో విరిగిపోయినవేవో అవి ఉండేవి. అతనికి ఐదు ఉంగరాలుండేవి. వాటిలో రెండు ఖరీదైనవే. బొమ్మలలాగే ఈ ఉంగరాలనీ ప్రేమించేవాడు. ఎప్పుడూ దు:ఖాన్వితమయిన శబ్దంతో మరాఠీ భాషలో మాటలాడేవాడు. తనయొక్క భౌతికావసరాలనుంచి శాస్త్రాలలో చెప్పిన విషయాలదాకా వెడుతూండేవి అతని మాటలు.





ఆలే నుంచి తెచ్చిన అతని పరుపు మంచి రకం దిన్నీ అది చాలా పరిశుభ్రంగా ఉండేది. అతని గ్రామీణలు అతన్ని చాలా గౌరవించి ప్రేమించేవారని విదితమౌతున్నది. అతడు ఎప్పుడూ పడుకొనేవాడేకాదు. నిద్రవచ్చినపుడు వంగిన నడుం ఇంకొంచెం వంచుకొని ముందు ఒక తలగడమీద వాలేవాడు. ఇలా వంకరగా పడి అసలు ఎలా ఎలా నిద్రపోతాడా అనుకునేంత వికారమైన స్థితిలో ఉండేవాడు. చెడిపోయిన తన శరీరం చిన్నదైనా దానితో అతడు పడే బాధచూసిన వాళ్ళకి ఎవరికైనా దయకలుగక మానదు. దేహపటుత్వం చాలా తక్కువగా ఉన్నందువల్ల చలికాలంలో మహాబలేశ్వర్‌లో ఉంచడం అంత తెలివైన పనికాదని అతనిని మూడునాలుగు రోజులే అక్కడ ఉంచేరు.

మస్తులలోకల్లా బహుశా ధోండి బువాం చాలా ముచ్చటైనవాడు. మహాబలేశ్వర్ కొండలకి తూర్పుగా కృష్ణానదీ తీరాన్ని ఉన్న 'వై' పట్టణం నుంచి అతన్ని తీసుకొని ఇచ్చేరు. అతడి వయస్సు 50 ఏళ్ళుంటాయి. కురుచగా కత్తిరివేయబడిన నెరసిన తలవెంట్రుకలు, ఎఱుపుతో కూడిన పచ్చటి ముఖము దయారసం ఉట్టిపడుతున్నట్టు నవ్వులతో మెరిసే లోతుగాఉన్న కళ్ళు అతని ఆకార విశేషాలు, కళ్ళు నవ్వుతో మెరుస్తున్నా అతని ముఖంలో మళ్ళీ అది ద్యోతకం కాదు. అతని వదనం ఆనంద పరవశత్వంతో కనిపించినా ఎందుకో కలవరపడుతున్నట్టు ఉండేది. అతని ఫాలం మీద చక్కని ముడుతలు ఉండేవి. కాసారం మీద చిరుగాలికి అలలురేగినట్లు ఆ నుదుటిమీద రెఖలు కొంచెం కోప సూచకంగా అప్పుడప్పుడూ ముడుతలు పడుతుండేవి. వాటితోపాటు కన్నుల చివర ముడుతలు ఏర్పడి కాకి కళ్ళను జ్ఞాపకం చేసేవి. అతడు ఒక పాత పంచ కట్టుకొని చొక్కా తొడుక్కొనేవాడు. దీనిమీద ఒక విశాలమైన కోటు తొడిగేవాడు. దాని చేతులు పొడుగుగా ఉండటం వలన అతని చేతులు కనిపించేవికావు. ఆ కోటు ప్రక్కజేబులలో ఏవో చిల్లర వస్తువులు వేయడంవలన ఎత్తుగా ఉండేవి. అతను తన దగ్గర ఎప్పుడూ రెండు గుడ్డల మూటలు ఉంచుకునేవాడు. వాటికి అనేక ముళ్ళు వేసుకొని ఎప్పుడూ చూసుకుంటుండేవాడు. అతను గొంతువిప్పి మాట్లాడితే కుక్కలా మూలుగుతున్నట్లుండేది. కూడా షికారు తీసుకువెళ్లమని యజమాని వచ్చేసరికి మూలిగే కుక్క ధ్వనిలా కొద్ది కొద్దిగా మాట్లాడేవాడు. ఏడుపు గొంతుకతో ఆ మాట్లాడే తీరుచూస్తే నిజంగా ఉత్తర క్షణంలో ఏడ్చేస్తాడేమో అన్నట్లుండేది. ఒక జేబులో డబ్బులు ఎప్పుడూ నిలవగా ఉండేవి. తన ఇష్టంవచ్చినవాళ్ళకెవరికైనా ఎప్పుడైనా బేడో మూడణాలో ఇచ్చే అలవాటుంది.

అతని హావభావాలు జమాలీ మస్తులా ఉండేవి. చేతులతో వికారంగా సైగలు చేస్తుంటాడు. బాగా కనిపించే అతని అలవాటు ఏమిటంటే కిందకి వంగి ఒక చేత్తోగాని రెండు చేతులతోటిగాని భూమిని పట్టుకొని లేచి రెండు చేతులు కలిపి తన నుదురుమీద పెట్టుకునేవాడు. భూమినే కాకుండా తనునడిచేటప్పుడు దారిలో ఏది కనిపించినా దాన్ని వంగుని ఈలా ముట్టుకొనేవాడు.

**సశేషం**

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్‌వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.